## కృతజ్ఞత

నా భావాలను ఆదరించి నా యీ ప్రయత్నాన్ని ప్రోత్సాహపరచి ఒక పుస్తకరూపం దాల్చడానికి సహాయ సహకారాలలందించిన "శ్రీ సత్యసాయి విద్యా విహార్" అధ్యాపక బృందానికి నా మన: పూర్వక కృతజ్ఞాతాంజలి

పుస్తకంగా అచ్చు వేయించి ప్రోత్సహించిన నా తండ్రి శ్రీ కల్లూరి సూర్యనారాయణమూర్తి, తల్లి భాస్కరలక్ష్మి గారికి, అత్తగారు శ్రీమతి శకుంతలమ్మ, శ్రీవారు అబ్బూరి శ్రీనివాసరావు గార్లకు, ఇంకానాకనేక విధాల సహాయ సహకారాలందించిన నా శ్రేయోభిలాషులందరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతాంజలి.

**శ్రీమతి అబ్బూరి ఉషాకుమారి**
శ్రీ సత్యసాయి విద్యావిహార్ పాఠశాల

జై సాయిరాం

సేకరణ కర్త :
**కె.వి.ఎస్.యు. కుమారి**
W/o ఎ. శ్రీనివాసరావు
స్వాతి అపార్ట్‌మెంట్స్
లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-17
ఫోన్ : 0891-2735310

వెల : రూ॥ 21/-

ప్రతులు : 1000
ప్రచురణ : జూలై 31, 2011

సర్వ హక్కులు ప్రకాశకులవి

ముద్రణ :
**ఓం సాయినాథ్ గ్రాఫిక్స్**
48-9-14, ద్వారకానగర్
విశాఖపట్నం-16
ఫోన్ : 0891-2573641

# తొలిపలుకు

"అమ్మలగన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ చాలపె
ద్దమ్మ సురారులమ్మ కడు పాఱడిపుచ్చినయమ్మ తన్ను లో
నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యీవుత మహత్త్వ కవిత్వ పటుత్వ సంపదల్."

అమ్మ అనుగ్రహము ఉంటే ఏదైనా సాధించవచ్చు. ఆ అమ్మ కృప ఉండబట్టే నా సహ ఉపాధ్యాయని శ్రీమతి ఉషా కుమారి గారు మంగళగౌరి వ్రతము అనే పుస్తకాన్ని మగువలందరికి అందుబాటులో ఉంటే విధంగా పొందుపరచగలిగారు. అటువంటి ఈ పుస్తకమునకు తొలిపలుకులు రాసే భాగ్యము నాకు కలిగింది. ఈ పుస్తక సేకరణ కర్త నిర్మాణాత్మక దృష్టిని నిలిపి శ్రావణ మాసముతో స్త్రీలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే వ్రత విధానాల పూర్వాపరాలను కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. ఈ ఆధునిక యుగములో స్త్రీలు సమయాభావము వలన అన్ని నోములు, వ్రతాలు ఆచరించలేక పోతున్నారు. కాని వివాహమయిన స్త్రీలు తమ సౌభాగ్యము కొరకు తప్పనిసరిగా నోచవలసిన వ్రతములు మంగళగౌరి వ్రతము, వరలక్ష్మి వ్రతము ఈ వ్రతమును ఆచరించటానికి కావలసిన వస్తువులు, సామాగ్రి విధి విధానాలు తెలియక అవస్థలు పడుతున్న భక్తులను దృష్టిలో పెట్టుకొని చక్కటి వివరణతో సవిస్తారముగా వివరించారు. ఈ పుస్తకమును ఆధారముగా వ్రతమాచరించి తమ తమ మనోభీష్టిని నెరవేర్చుకుని అమ్మ కృపాకటాక్షములతో పరిపూర్ణ సౌభాగ్యాన్ని పొందగలరని నా ఆకాంక్ష

ఇట్లు

**మహీధర నాగేశ్వరరావు**
సాహిత్య శిరోమణి
సంస్కృత అధ్యాపకుడు
శ్రీ సత్యసాయి విద్యా విహార్

# ఓం శ్రీ సాయిరాం

## సవరణలు సూచనలు

ఈ పుస్తకంలో ముద్రణవల్లనైతేనేమి, నావల్ల నైతేనేమి దొర్లిన పొరపాట్లకు చింతిస్తూ పాఠకులను క్షమాపణ వేడుకుంటున్నాను. ఈక్రింది సవరణలను సూచనలను పాఠకులు గమనించగలరు.

| పొరపాటు | సవరణ |
|---|---|
| 1. **Pg.No. 22** లో 'ఉత్తిష్టంతు' శ్లోకం యేతేషామ_విరోధేన | 1. యేతేషామవిరోధేన |
| 2. **Pg.No. 24** లో కలశ పూజలో కలశస్యశ్లోకం 6వ లైను అయాంతు గణపతి | 2. ఆయాంతు మహాగణపతి, మంగళగౌరీ/శ్రీమహాలక్ష్మీ దేవతా పూజార్థం. |
| 3. **Pg.No. 41** లో మొదటి వరుసలో నీళ్ళు జల్లి పెట్టాలి. | 3. నీళ్ళు జల్లి ముగ్గువేసి పెట్టాలి. |

సూచనలు :

1. **Pg.No. 30** లో స్థాపన మంత్రం ("ఆం హ్రీం.....సః) బీజాక్షరాలను ఉపదేశం పొందనిదే పలుకరాదని కొందరు పెద్దలమాట కాబట్టి ఈ దిగువ ఇచ్చిన మంత్రాన్ని చదివి మండపం మీద దేవిని స్థాపించవచ్చు.

" ఓం అసునీతే పునరస్మాసుచక్షుః పునః ప్రాణమిహనోదేహిభోగం।
జ్యోక్పశ్యేషు సూర్యముచ్చరంత మనుమతే మృడయానస్స్వస్తి।
అమృతం వై ప్రాణా అమృతమాపః ప్రాణానేన యధాస్థానముపహ్వాయతే సాంగాం,సాయుధాం, సవాహనాం, సశక్తిం పతీపుత్ర సపరివార సమేత శ్రీ మంగళగౌరీం / శ్రీమహాలక్ష్మీం ఆవాహయామి స్థాపయామి పూజయామి॥"

2. మంగళ/శుక్ర వార పూజ ఏదైనా మండపం ఏర్పాటు చేసి పూజ చేసినప్పుడు ఆ రోజు దేవుని కదపకూడదు మరునాడు (బుధ/శనివారాలలో) మళ్ళీ దీప, ధూప, గంధపుష్పాక్షతలతో లఘు పూజ చేసి నైవేద్యం (పాలు, పళ్ళు) సమర్పించి, హారతిచ్చి క్షమాపణ నమస్కారం చెప్పుకొని (మంత్రం ముందు చెప్పబడింది) ఆ దేవతా రూపాన్ని కుడిచేతితో ఒకసారి మెల్లగా కదిపి
శ్రీ మంగళగౌరీ దేవతాయైనమః / శ్రీ మహాలక్ష్మీ దేవ్యైనమః యథాస్థానం స్థాపయామి పూజయామి అని చెప్పి దీపాన్ని తీసుకువెళ్ళి రోజు పూజచేసుకొనే మందిరం దగ్గర పెట్టేయాలి అప్పుడు మండపాన్ని తీసేయచ్చు.

మహాలక్ష్మీ సింహాసనానికో, సింహాసనంలోని రాతి గౌరికో నిత్యం పూజచేసుకొనే ఫొటోకో పూజించినట్లైతే పై (మంత్రం) విధంగా చెప్పక్కరలేదు.

## <u>మంగళగౌరీ వ్రత ఉద్యాపన :</u>

మంగళగౌరీ వ్రతం 5 సంవత్సరాలు పూర్తియైన తరువాత పెళ్ళినాడు పెళ్ళి కూతురుకు మట్టెలు, మంగళ సూత్రాలు, పసుపు, కుంకంబరిణ, తాంబూలంతో పాటు 13 జోడుల (36) అరిసెలు ఒక కొత్త ఇత్తడి గిన్నెలో పెట్టి దానికి కొత్తరవికెలగుడ్డ వాసినకట్టి పెళ్ళి కూతురు పీటల మీదనుంచి లేవక ముందు అందివ్వాలి. ఇది సొంత కూతురుకు గాని, కూతురు వరసైన వారికి గాని చేసుకోవచ్చు.

ఓం శ్రీ గణేశాయనమ:

# మంగళ గౌరీ వ్రతము

శ్రావణ మాసం మహిళలకు అత్యంత ముఖ్యమైనది. ఇది మహిళలకు సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసం అంటే అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. ఈ శ్రావణ మాసంలో మగువలు మక్కువతో ఆచరించే వ్రతాలు రెండు. మొదటిది "మంగళ గౌరీ వ్రతం" దీనినే "శ్రావణ మంగళవార వ్రతం" అంటారు. దీని వల్ల శ్రీ మంగళ గౌరీ అనుగ్రహాన్ని పొంది స్త్రీలు దీర్ఘ సుమంగళులు కావచ్చు. ఇక రెండవది "వరలక్ష్మీ వ్రతం".

ఈ రెండు వ్రతాలను పెళ్లైన స్త్రీలు ఆచరించడం ఆచారం. కొన్ని ప్రాంతాలలో పెళ్ళి కానివారు కూడ కన్నె నోములు పేరుతో ఈ రెండు వ్రతాలను ఆచరించే సంప్రదాయం ఉంది. ఈ రెండు వ్రతాలను మహిళలందరూ ఆచరించవచ్చు.

ముఖ్యంగా ఈ మంగళ గౌరీ వ్రతాన్ని వివిధ ప్రాంతాల ప్రజలు వివిధ పద్ధతులో, వారివారి ఇంటి ఆచారాన్ని అనుసరించి చేస్తూ ఉంటారు. అయితే పూజకు సంబంధించిన మంత్రాలు, కథ మొదలైన అంశాలను తెలిపే పుస్తకాలు లభిస్తున్నాయి. కాని ఆ పూజకు ముందుగా ఏర్పాటు చేసుకోవలసిన ఏర్పాట్లకు సంబంధించిన విధి విధానాలను

పూర్వం ఇంట్లో పెద్దలు చెప్పేవారు. కాని ఇప్పుడు ఆ పెద్దలకు ఈ పిన్నలకు భౌతికంగా దూరాలు పెరగడం వల్ల, కొన్ని కొన్ని విషయాలను చెప్పడం ఆ పెద్దలు మరచిపోవడమో లేదా పిల్లలు అడగకపోవడమో జరుగుతోంది దీనివల్ల తీరా పూజకు కూర్చునప్పుడు అది లేదే! ఇది తెలియదే! అనుకుంటూ అసంతృప్తిగా పూజ పూర్తి చేయడం జరుగుతోంది. కాబట్టి ముందస్తు ఏర్పాట్లు గురించి ఈ పుస్తకంలో వివరించడం జరిగింది. తద్వారా శ్రీ మంగళ గౌరీ పూజ నోము చేసుకొనే / నోచుకొనే స్త్రీలు సంతృప్తిగా పూజ పూర్తి చేయగలరని అమ్మ అనుగ్రహాన్ని దండిగా మెండుగా నిండుగా పొందగలరని ఆశిస్తూ.....

జై సాయిరాం.

<u>సూచన:-</u> ఇందులో కావలసిన సామాగ్రీతో సహా అన్ని విషయాలను సవివరంగా వివరించడం జరిగింది. ఈ చిన్న పుస్తకాన్ని దయచేసి రెండు రోజుల ముందే చదవాలని మా విన్నపం.

ఇట్లు
సేకరణ కర్త
**శ్రీమతి ఉషాకుమారి**

# పూజాసామాగ్రి:

## వస్తువులు:-

1. పసుపు - 100 గ్రా
2. కుంకుమ - 100 గ్రా
3. పంచదార - 1 కే.జి.
4. శెనగలు - 1/2 కే.జి.
5. పెసర పప్పు - 1/4 కే.జి.
6. బియ్యం - 2 కే.జి.
7. జీలకర్ర - 25 గ్రా
8. బెల్లం - 1/2 కే.జి.
9. ఆవు నెయ్యి - 1/2 కే.జి.
10. తేనె - 100 గ్రా
11. తెల్ల దారపురీలు - 1
12. గంధం డబ్బా -1
13. కర్పూరం - 100 గ్రా
14. వక్కలు - 50 గ్రా
15. గింజలు లేని ప్రత్తి-100 గ్రా
16. దక్షిణలు
    (1రూ॥ కాయిన్స్-50 రూ)
17. తమలపాకులు - 1 కట్ట
    (సుమారు 50 ఆకులు)
18. విడి పువ్వులు + దండ

## సామానులు

1 పసుపు కుంకుమ గిన్నెలు - 2

2. దీపం కుందులు - 2

3. పంచపాత్రలు/గ్లాసులు - 2
   1. ఆచమనపాత్ర - 1
   ఉద్ధరణ/చెంచా - 1
   2. కలశపాత్ర (పూజకి) - 1
   ఉద్ధరణ/చెంచా - 1

4. చిన్న స్టీలు గిన్నెలు/చిన్న గ్లాసులు - 3
   పంచామృతాలు - 1
   మధుపర్కానికి - 1
   దేవునికి చూపించనవన్నీ వేయడానికి - 1 (తీర్థం)

5. చిన్న బేసను/కప్పు
   (నీళ్ళు వదలి పెట్టడానికి)

6. పళ్ళాలు - 6
   పూజా ద్రవ్యాల పళ్ళెం - 1
   పువ్వుల పళ్ళెం - 1
   వినాయకుని పూజించడానికి - 1
   ఆకులు, వక్కలు, దక్షిణ, పళ్ళు - 1
   వాయనం ఇవ్వడానికి - 1

19. అగరబత్తులు/ధూఫ్‌స్టిక్ ప్యాకెట్- 1
20. పాలు
21. పెరుగు
22. అరటి పళ్ళు - 11/2
23. పువ్వొత్తులు - 12
24. కొబ్బరికాయ - 1
(కథ తరువాత)
కలశానికి - 1
(లక్ష్మీపూజకి)

జ్యోతులు పెట్టడానికి - 1
7. హారతి దొన్నె/గంట - 1
8. కాటిక పారించడానికి
గరిట/కత్తి - 1
9. అగరబత్తులు గుచ్చేది - 1
10. చెయ్యితుడుచుకోవడానికి
ఒక చిన్న తువ్వాలు - 1

## ఓం శ్రీ గణేశాయనమ:
## ఓం శ్రీ గురుభ్యో నమ:
## ఓం శ్రీ సాయి రామ

శ్రీ మంగళ గౌరీ దేవి అనుగ్రహాన్ని సంపూర్ణంగా పొందాలనుకునే స్త్రీలు ముందుగా కొన్ని విషయాలను తెలునుకుని, ఏర్పాట్లు చేసుకోవడానికి వీలైన అంశాలను ఇందులో పొందుపరచడం జరిగింది. ముందుగా " నేను శ్రావణ మంగళవార వ్రతం / వరలక్ష్మీ వ్రతం చేసుకోవాలనుకుంటున్నాను. అది నిర్విఘ్నంగా సాగేలా చూడు తండ్రీ! " అని వినాయకునికి నమస్కారం చేసుకోవాలి.

## <u>ముందురోజే ఏర్పాటు చేసుకోవలసిన అంశాలు:-</u>

ఈ పుస్తకంలో వరలక్ష్మి వ్రతం మంగళగౌరీ వ్రతం రెండింటికి ఒకే చోట మండప విధానం, పూజా విధానం, సంకల్పం మెదలగునవి చెప్పబడ్డాయి. ఏపూజ చేసుకోవాలనుకున్న వారు దానికి సంబంధించిన విధంగా చదువుకోవాలి.

1. పూజ చేయదలచిన మంగళవారం ముందు రోజు అనగా శ్రావణ మాస మొదటి సోమవారంనాడు సాయంత్రం/రాత్రి స్నానం చేసి, ఒక గ్లాసు (300 గ్రా) బియ్యం నీళ్ళలో పోసి నానబెట్టాలి. అలాగే వేరే గిన్నెలో 1/2 కే.జి శెనగలు/నీళ్ళలో కొంచెం పసుపువేసి నానబెట్టుకోవాలి. మొదటి సంవత్సరం ఐదుగురు ముత్తైదువులు, ముత్తైదువులు సంఖ్య పెరిగే ఆచారం ఉన్నవాళ్ళు (2వ సం॥ - 10 మంది, 3వ సం॥ - 15 మంది, 4వ సం॥ - 20 మంది, 5వ సం॥ 25 మంది) అదే లెక్కలో బియ్యం, శెనగలు ఎక్కువ నానవేసుకోవాలి.

2. పూజ చేసుకోవడానికి పట్టు వస్త్రాలనుగాని, కొత్త వస్త్రాలనుగాని, తడిపి ఆరవేసిన వస్త్రాలనుగాని కట్టుకోవాలి. ఒకసారి కట్టుకుని భోజనం చేసిన వస్త్రాలు పట్టువైనా సరే, కొత్తవైనా సరే <u>పూజకు పనికి రావు.</u> తడిపి ఆరవేసుకుని కట్టుకోవడానికి ఆరోజుకారోజు కుదరనివారు ముందు రోజు

రాత్రే వస్త్రాలను తడిపి ఆరవేసుకోవాలి. (పూజకు కట్టుకునే బట్టలు నల్లనివి చిరిగినవి కాకుడదు)

3. ఇత్తడి పళ్లాలు, కుందులు మొదలైన పూజాసామాగ్రి ముందురోజే శుభ్రం చేసి ఉంచుకోవాలి.

4. పసుపు, కుంకుమ, గంధం, హారతి కర్పూరం, ఆవు నెయ్యి, తేనే, పంచదార, పెరుగు, పాలు, ఊదొత్తులు, పూలు, పళ్ళు, వక్కలు వంటి పూజాసామాగ్రిని కూడా ముందురోజే సిద్ధం చేసుకోవాలి.

5. ఒక గ్లాసుడు బియ్యం ఒక పళ్ళెంలో పోసి పసుపు, గంధం వేసి, పాలుగాని, ఆవు నెయ్యిగాని ఒక రెండు మూడు చుక్కలు వేసి చక్కగా కలిపి అక్షింతలు తయారు చేసుకుని ఒక డబ్బాలో పోసి ఉంచుకుంటే శ్రావణ మాసం నెలంతా పూజకు సరిపోతాయి. ప్రతీసారీ అక్షింతలు కలుపుకోనక్కరలేదు. డబ్బాలోంచి కొంచెం కొంచెం తీసుకుని వేరే పళ్ళెంలో వేసుకుని వాడుకోవాలి.

6. గింజలులేని ప్రత్తిని తీసుకుని చిన్నచిన్న బిళ్ళలుగా చేసి పాల తడితోగాని, నేతి తడితోగాని పసుపులో అద్ది ఉంచుకుంటే, వస్త్రాలుగా వాటిని గణపతికి అమ్మవారికి సమర్పించవచ్చు. వీటిని రెండేసిగా (వస్త్రయుగ్మం) సమర్పించాలి. అంటే ఒక రోజు పూజకు 4 బిళ్ళలు అవసరమన్నమాట.

7. గింజలు లేని ప్రత్తిని దారంలా సాగదీస్తూ మధ్య మధ్య పసుపును అద్దుతూ ఉంటే ముత్యాల దండలా వస్తుంది. (పాలలోగాని, నేతిలోగాని మధ్యవేలును ముంచి, ఆవేలును పసుపులో అద్ది, బొటనవేలు సాయంతో సాగదీస్తున్న ప్రత్తిదారాన్ని మధ్య మధ్యలో నలపాలి) ఇవి ఒక్కొక్కటి 10 సెంటీమీటర్లు ఉంటే చాలు, వీటిని యజ్ఞోపవీతం పేరుతో గణపతికి, అమ్మవారికి ఒకొక్కటి సమర్పించాలి.

8. తమలపాకులు, కొబ్బరికాయ, దక్షిణకు చిల్లర (రూ. 2 లేక 5 కాయిన్స్) ఇవి కూడా ముందు రోజే సిద్దం చేసుకోవాలి.

9. నెయ్యిని వేడి చేసి (ఒక గిన్నెలో పోసి) అందులో పువ్వొత్తులు వేసి ఉంచుకోవాలి. ఐదు జ్యోతులకు 10 వత్తులు అవసరం అవుతాయి. (అన్ని వారాలకు కలిపి ఒకేసారి కూడా నేతిలో నానబెట్టి ఉంచుకోవచ్చు.

10. కాటిక పారించడానికి కత్తిగాని, ఇత్తడిగరిటెగాని శుభ్రంగా తోమి సిద్దంగా ఉంచుకోవాలి. వాటి కాడ కూడా పొడవుగా ఉంటే అంతగా చెయ్యికాలదు.

11. వాయినం ఇవ్వడానికి ముత్తైదువులను (ఐదుగురిని) ఇంటికి రమ్మని పిలుచుకోవాలి ("నేను శ్రావణ మంగళవార వ్రతం చేసుకుంటున్నాను తాంబూలం పుచ్చుకోవడానికి మా

యింటికి రండి!” అని బొట్టు పెట్టి ముందురోజే పిలవాలి). అలా కుదరకపోతే పూజ పూర్తయిన తరువాత వాయినం ఇవ్వవలసిన సామాగ్రిని ముత్తైదువల ఇంటికి పట్టుకుని వెళ్ళి ఇచ్చి వారి ఆశీస్సులను పొందవచ్చు.

(ఈ వాయినాలు కొన్ని ప్రాంతాలలో ఐదు సంవత్సరాలలోనూ ఐదు మంగళవారాలూ ఐదు ఐదు మంది ముత్తైదువులకే ఇస్తారు. మరికొన్ని ప్రాంతాలలో మొదటి - 5, 2వ సం॥ - 10, 3వ సం॥ - 15, 4వ సం॥ - 20, 5వ సం॥ - 25 మంది ముత్తైదువులకు ఇస్తారు. పూజ చేయదలచినవారు తమ ఆచారవేదో ముందుగా తెలుసుకోవాలి). తెలియనివారు ఏదో ఒక పద్ధతిని ముందుగానే అనుకొని 5 సంవత్సరాలూ అలాగే పూర్తి చేయడం మంచిది.

12. శ్రావణ మంగళవార వ్రతం మొదటివారం ఏ విగ్రహానికి ఏ పద్ధతిలో పూజ చేశామో అన్ని వారాలు, ఐదు సంవత్సరాలు అదే విగ్రహానికి, అదే పద్ధతిలో పూజ కొనసాగించాలి.

13. పూజ చేసే రోజు రాత్రి దంపతులు దాంపత్య సుఖానికి దూరంగా ఉండాలి. (ముందు రోజు కూడా ఈ నియమం పాటించడం మంచిది).

14. వాయినం ఇచ్చేటప్పుడు తొలివాయినం తల్లికి ఇవ్వాలి.

తల్లి దగ్గరలో లేకపోతే మహాలక్ష్మికి వాయినం ఇచ్చి అప్పుడు ఐదు వాయినాలు ఇవ్వాలి.

15. ఒక వేళ మంగళవారాలు 5 పడితే ఐదు వారాలూ చెయ్యాలి (కొన్ని ప్రాంతాలలో మొదటివారం ఆఖరు వారం మాత్రమే చేసే ఆచారం కూడా ఉంది. అప్పుడు పూజ, నియమాలు ఐదు వారాలూ చెయ్యాలి వాయినం మాత్రమే అలా మొదటి చివరి వారాలు ఇస్తారు).

16. శ్రావణ మంగళవార వ్రతం ప్రారంభించినవారు మొదటి వారం పూజ చేసి, ఆఖరు వారం ఏకారణం చేతనైనా చేయలేకపోతే ఆ సంవత్సర పూజ (అది ఎన్నో సంవత్సరమైనా) పోయినట్టే మరుసటి సంవత్సరాన్ని పోయిన సంవత్సరంగానే భావించి మళ్ళీ చేయాలి.

17. అలంకారానికి పెద్ద పూలు తీసుకున్నా నామాలు/పూజకి చిన్ని పూలు సేకరించడం మంచిది. మరునాడు ఆపువ్వులను ఎవరూ తొక్కని చోట/పచ్చని మొక్కల్లో వెయ్యాలి

18. మండపం మీద పోసిన బియ్యాన్ని, (గణపతి పూజకు పళ్ళెంలో పోసిన బియ్యాన్ని) బ్రాహ్మణునికి లేదా గుళ్ళో ఇచ్చివేయాలి. వరలక్ష్మి వ్రతానికి కలశంలో పోసుకున్న బియ్యం వీలైనంత త్వరగా పరవన్నం వండుకొని తినాలి.

కొబ్బరికాయను కూడా వాడేసుకోవచ్చు. జాకట్లు గుడ్డను మాత్రం ఖచ్చితంగా కుట్టించుకోవాలి. తీపి చెల్లదనుకున్నవారు కొబ్బరికాయ, బియ్యం గుళ్ళోగాని, బ్రాహ్మణునికి గాని ఇచ్చేయవచ్చు

<u>శ్రావణ మంగళవార వ్రతం చేయవలసిన రోజు:</u>

సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి ఇల్లు గుమ్మాలను శుభ్రం చేసుకుని (వీలైతే గుమ్మానికి పసుపురాసి బొట్టుపెట్టి) బియ్యం, శెనగలలో నీళ్ళను పూర్తిగా వంపేసి ఉంచుకోవాలి. కాలకృత్యాలు తీర్చుకొని స్నానం చేసి శుభ్రమైన పొడి (మడి) బట్టలను కట్టుకోవాలి. జుట్టు నీళ్ళు కారరాదు. బాగా ఆరబెట్టుకొని చక్కగా జడ అల్లిగాని, క్లిప్పు పెట్టిగాని, పూలు పెట్టుకుంటే మంచిది.

కుంకుమ బొట్టు పెట్టుకుని, కాళ్ళకు పసుపురాసుకుని (వీలైతే పారాణి కూడా పెట్టుకోవాలి). కొంచెం పెసరపప్పు, బియ్యం, పుసుపు, నెయ్యి, ఉప్పు, జీలకర్ర వేసి పులగం వండాలి. పూజ చేసుకోబోయేవారు ఈ పులగం మాత్రమే తినాలి. ఆ రోజు ఇక అన్నం తినకూడదు. అమ్మవారికి నివేదించిన ఈ ప్రసాదాన్ని పాలతోగాని, పచ్చిపులుసు (చారే ఉడికించకుండా చేసేది) చేసుకునిగాని, తినవచ్చు, రాత్రి కూడా ఏదైనా టిఫెన్ ఉల్లి వెల్లుల్లి లేకుండా తినాలి.

1. ఇప్పుడు ఇందాక నీరు తీసిన బియ్యాన్ని మిక్సిలో వేసి మెత్తని పొడిగా చేసి జల్లెడ పట్టి (జల్లించి) ఒక ప్రక్కగా ఉంచాలి. బియ్యం అన్నీ పొడి చేయడం అయిపోయాక పంచదార కూడా పొడిగా చేయాలి (బియ్యం కొలతలో సగం పంచదార సరిపోతుంది). ఈ బియ్యం పిండిని ఆ పంచదార పొడిని కలిపి ముద్దగా చేయాలి. (అవసరం అయితే పాలతో చెయ్యి తడి చేసుకుంటూ) ఆ ముద్దను ఆరు ఉండలుగా చేసి ఒక్కో ఉండనూ మధ్యలో బొటన వేలుతో వత్తుతూ చిన్న గిన్నెలుగా (జోతులు) చేసుకోవాలి. ఐదింటిని మాత్రమే చేయాలి. మిగిలిన ఉండను చిన్నచిన్న ఉండలుగా కొన్ని కోలగా కొన్ని చేసుకోవాలి. వీటిని (లడ్డువారు, మోరుండలు అంటారు). నీరు తీసేసిన శెనగల మీద ఉంచాలి.

ఈ జ్యోతులను ఒక పళ్ళెంలో పెట్టి నానబెట్టి ఉంచుకున్న నేతి ఒత్తులను రెండేసింటిని ఒక్కొక్క జ్యోతిలోను ఉంచాలి. (ఆ నేతిని మరి కరిగించక్కర లేదు).

## <u>పూజా ప్రదేశంలో పూజకు అవసరమయ్యే సామగ్రిని కూర్చుకోవడం:-</u>

1. దారపు రీలు తీసుకుని (తెల్లనిది) ఒక మూర పొడవు ఉండేలాగ (ఒక స్కేలు పొడుగు) తొమ్మిది వరుసల దారాన్ని తీసుకుని దానికి పసుపు రాసి ఒక్కో ముడిలోనూ పువ్వులు

పెడుతూ) తొమ్మిది చోట ముడులు వెయ్యాలి. ఇలాంటి రెండు తోరాలు తయారు చేసుకోవాలి. ఒకటి అమ్మవారికి రెండవది పూజ చేసేవారికి. రెండు తోరాలనూ సిద్దంచేసి ఒక ఇత్తడి/రాగి/వెండి పెళ్ళెంలో ఉంచాలి.

<u>మండపం ఏర్పాటు :</u>

ఇంటిలోని పూజాగృహంలో గానీ, ఇంటిలో వ్రతం చెయదలచుకున్న ప్రాంతంలో శుభ్రంగా తడిగుడ్డతో తుడిచి ముగ్గువేసి దానిమీద ఒక పీట పెట్టి దానికి పసుపు రాసి, చూట్టూ కుంకుమతోను పిండితోను బొట్లుపెట్టి, పీట మీద బియ్యంపిండితో అష్టదళపద్మం వంటి ముగ్గులు వేసి పూజా ప్రతిమ/కలశం పెట్టుకోవడానికి సిద్ధం చేసుకోవాలి. దానినే మండపం అంటారు.

ఈ మండపంపైన ఒక కొత్తతువ్వాలు పరిచి బియ్యాన్ని పోసి, ఆ బియ్యంలో శ్రీ అని రాసి వరలక్ష్మి పూజకు కలశాన్ని/మంగళగౌరీ పూజకు ఒక కొబ్బరి చిప్పను ఉంచాలి. ఆ జాకెట్టుపైన తమలపాకును పెట్టి, ఆ పైన మంగళగౌరిని ప్రతిష్టించుకోవాలి. మంగళగౌరిని సాధారణంగా పసుపుతో చేసుకోవడం మంచిది. అయితే ఒక మాసమంతా ఉంచుకోవాలి కాబట్టి, పుసుపుకు గోధుమపిండిని కలిపి మంగళగౌరిని తయారు చేసుకోవాలి. మంగళగౌరిని ఐదు ముఖాలతో తయారుచేసుకోవాలి. అంటే పసుపు, గోధుమపిండి

మిశ్రమముతో ఒక పీఠముగా చేసుకుని, దానిపై నాలుగు మూలలా చిన్న స్తంభాలుగా ఉంచాలి. వాటి మధ్యలో ఐదవదాన్ని ఉంచాలి. ఈ విధంగా మంగళగౌరిని ఐదు ముఖాలతో తయారుచేసుకుని పీఠముపై ప్రతిష్టించి, కుంకుమ, పూలను అలంకరించాలి. ఇది ఒక పద్ధతి

2. పూజా పీఠాన్ని పైన చెప్పిన విధంగా ఏర్పాటు చేసుకోవచ్చు లేదా వారి వారి ఇంటి ఆచారాన్ని అనుసరించి మహాలక్ష్మి సింహాసనానికి గాని, రాతి గౌరీ దేవికి కాని, ఇత్తడి గౌరీ దేవికి కాని, వారు పూజించే ఏ రూపాన్నైనా మంగళ గౌరిగా భావించి పూజించవచ్చు.

3. మండపం ఏర్పాటు చేసుకోని వారు ఒక పళ్లెంలో ఐదు పిడికెళ్ళ బియ్యాన్ని పోసి శ్రీ అని రాసి, దానిపై తమలపాకు ఉంచి అందులో తడిపిన పసుపు ముద్దను ఉంచాలి. (అన్నీ సిద్ధమే ఇక పూజ మొదలు పెట్టవచ్చు అనుకున్నప్పుడు మాత్రమే ఆపసుపు ముద్దను గుండ్రంగా చేసి పైకి పొడుగుగా వత్తుతూ గోపురం ఆకారంలో చేసి బొట్టు పెట్టి గణపతిగా భావించి పూజ ప్రారంభించాలి). మండపం ఉన్నవారు దానిమీదే ఆకు లో గణపతిని పెట్టి పూజించవచ్చు.

4. కాడ వత్తులు బజార్లో పత్తిలాగా దొరుకుతున్నాయి. వాటిని రెండింటిని కలిపి నలిపి ఒకటిగా చేసి ఒక కుందిలో వెయ్యాలి. అటువంటివి ఒక కుందిలో ఒకటిగాని ఐదుగాని వేసుకోవాలి.

పూజకు ఒకటి లేదా రెండు కుందులు ఏర్పాటు చేసుకోవచ్చు. కుందులలో వత్తులు వేసి, ఆవు నెయ్యి / నువ్వుల నూనె/ కొబ్బరి నూనె పోసి, అగ్గిపెట్టె దగ్గర పెట్టుకుని దీపారాధనకు సిద్ధం చేయాలి. అగరుబత్తి పుల్లను నూనెలో ముంచి వెలిగించి దానితో దీపాలు వెలిగించాలి.

5. ఒక పళ్ళెంలో నిన్న చేసి ఉంచుకున్న వస్త్రాలు, యజ్ఞోపవీతాలు ( 4 + 2) గంధం పూలు, అక్షింతలు వేసుకుని సిద్ధంగా పెట్టుకోవాలి. వేరే ఒక కప్పులోనో గ్లాసులోనో (స్టీల్, గాజు) పంచామృతాలు వేసి ఉంచుకోవాలి. (పచ్చిపాలు, నెయ్యి, తేనే, పంచదార, పెరుగు) ఇది పంచామృత స్నానానికి (అన్నీ రెండేసి చెంచాలు చాలు).

6. వేరే గ్లాసులో పంచాదార, పాలు, తేనే కలిపి ఉంచుకోవాలి. ఇవి మధుపర్కానికి (అన్నీ ఒక్కొక్క చెంచా చాలు).

7. జ్యోతుల పళ్ళాన్ని పూజా స్థలంలో అందుబాటులో పెట్టుకోవాలి. కాటిక పారించడానికి ఏర్పాటు చేసుకొన్న గరిటె కూడ ఉంచాలి.

8. పూజకు రెండు పంచపాత్రలుగాని, రెండు చెంబులుగాని, రెండు గ్లాసులుగాని ఉండాలి. వాటిలో ఉద్ధరిణలు/చెంచాలు కూడా ఉండాలి. ఆ రెండింటిలో నీటితో పాటు గంగాజలం కూడా ఉంటే పోయవచ్చు.

9. శెనగలను (ఇందాక నీరు తీసేసినవి), తమలపాకులు, వక్కలు చిల్లర దగ్గరగా పెట్టుకోవాలి. వాయినానికి ఒకటి రెండు ఇత్తడి పళ్ళాలు కూడా దగ్గర ఉంచుకోవాలి.

10. ఒక చిన్న కప్పులోనో పళ్ళెంలోనో గణపతికి బెల్లం ముక్క (నైవేద్యానికి) సిద్ధంగా పెట్టుకోవాలి/తమలపాకులో నైనా పెట్టవచ్చు.

11. ఊదోత్తులు గుచ్చడానికి, హారతి ఇవ్వడానికి, గంట, పసుపు కుంకుమ వేసిన కప్పులు/బరిణలు, పువ్వులు దగ్గర ఉంచుకోవాలి.

12. నీళ్ళు విడిచి పెట్టడానికి ఒక పళ్ళెమో బేసినో ఉంచుకోవాలి.

13. ఇందాక వండి ఉంచుకున్న పులగం మీద నెయ్యి వేసి బెల్లం ముక్క వేసి మూతపెట్టి నైవేద్యానికి సిద్ధంగా ఉంచుకోవాలి.

14. పూజలోగాని, నైవేద్యానికిగాని, తాంబూలం ఇచ్చినప్పుడుగాని ఎప్పుడైనా సరే <u>పళ్ళు తమలపాకులకు ముచిక మనవైపు వచ్చేలా పట్టుకోవాలి.</u>

15. వాయినంలో శక్తి కొద్ది ఏమేమి ఇవ్వాలనుకున్నా అవి కూడా అందుబాటులో  ఉంచుకోవాలి (శెనగలు, తమలపాకు, అరటిపళ్ళు, జ్యోతులు/ఉండలు, వక్క, దక్షిణ ఇవి ముఖ్యం. ఇవి కాక జాకట్టు గుడ్డ, గాజులు మొదలగునవి వారివారి శక్తి)

16. కొందరు వాయినంలో జ్యోతులను ఇవ్వకుండా తామే తింటారు. మరికొందరు చిన్న చలిమిడి ఉండలను వాయినంలో ఇస్తారు. ఏది ఏమైనా జ్యోతులు ఘనమైన తరువాత (వాటంతట అవి వెలగడం అయిపోయిన తరువాత) వాటీని వాయినంతో ఇవ్వాలి.

17. చూపుడు వేలు, చిలికెనవేలు పైకి పెట్టి మిగిలిన మూడు వేళ్ళతో కుంకం పూజ చెయ్యడం శ్రేష్టం.

## <u>పూజా ప్రారంభ:</u>

<u>ముందుగా:</u>

"వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభా
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా"
గురు బ్రహ్మా గురు విష్ణు: గురుదేవో మహేశ్వర:
గురు సాక్షాత్ పరబ్రహ్మా తస్మైశ్రీ గురవేనమ:
అని గణపతిని ప్రార్థించి, గురువులకు నమస్కారం

చేసుకోవాలి. పసుపు గణపతిని చేసి బొట్టు పెట్టి దీపాలను వెలిగించి, దీపానికి 3 ప్రక్కల కుంకుమ బొట్టు పెట్టాలి. నమస్కారం చేసి.

వ్రత విధానం:

"శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే".

(అని గణపతిని ధ్యానించి, తదుపరి ఆచమనం చేయాలి) ఒక పాత్రలో నీరు ఆచమనానికి ఉపయోగించాలి. అది ఆచమన పాత్ర (పూజకి కాదు)

**ఆచమనం :**

ఓం కేశవాయ స్వాహా:
(చేతిలో నీరు తీసుకుని స్వీకరించాలి) తాగాలి
ఓం నారాయణాయ స్వాహా: (") (శబ్దం రాకుండా తాగాలి).
ఓం మాధవాయ స్వాహా: " "
ఓం గోవిందాయనమ: (చేతులు కడుక్కోవాలి)
ఓం విష్ణవేనమ: (కళ్ళు తుడుచుకోవాలి)
ఓం మధుసూదనాయ నమ:
ఓం త్రివిక్రమాయ నమ:
ఓం వామనాయ నమ:
ఓం శ్రీధరాయ నమ:
ఓం హృషీకేశాయ నమ:

ఓం పద్మనాభాయ నమ:
ఓం సంకర్షణాయ నమ:
ఓం వాసుదేవాయ నమ:
ఓం ప్రద్యుమ్నాయ నమ:
ఓం అనిరుద్ధాయ నమ:
ఓం పురుషోత్తమాయ నమ:
ఓం అదోక్షజాయ నమ:
ఓం నారసింహాయ నమ:
ఓం అచ్యుతాయ నమ:
ఓం జనార్ధనాయ నమ:
ఓం ఉపేంద్రాయ నమ:
ఓం హరయే నమ:
ఓం శ్రీకృష్ణాయ నమ:
(కొంచెం నీళ్ళను చేతిలోకి తీసుకుని నేలపై చిలకరిస్తూ)

"ఉత్తిష్టంతు భూతపిశాచా:యేతే భూమి భారకా:
యేతేషామ విరోధేన బ్రహ్మకర్మ సమారభే"
(అనే శ్లోకాన్ని పఠించాలి)

<u>ప్రాణాయామం :</u>

బొటనవేలు ఉంగరం వేలుతో ముక్కు పట్టుకొని ప్రాణాయామం చేస్తూ

"ఓం భూ: ఓం భువ: ఓం సువ: ఓం మహ:
ఓం జన: ఓం తప: ఓం సత్యం ఓం తత్ సవితుర్వరేణ్యం,

భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్
ఓం మహోజ్యోతి ఈరసోమృతం బ్రహ్మ భుర్భువస్సురోమ్"

<u>సంకల్పం :</u>

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే అద్యబ్రహ్మణ: ద్వితీయ పరార్ధేశ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూ ద్వీపే భరతవర్షే, భరతఖండే, స్వశోభన గృహే, సమస్త దేవతా, బ్రాహ్మణ, హరిహర సన్నిధౌ, వర్తమాన వ్యావహారిక చాంద్ర మానేన.... నామ సంవత్సరే దక్షిణాయనే వర్ష ఋతౌ శ్రావణమాసే శుక్ల కృష్ణ పక్షే......తిథౌ (తిథిపేరు)... వాసరే (వారం పేరు)... శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవం గుణవిశేషణ విశిష్టాయం శుభతిథౌ, శ్రీమతీ......గోత్రవతీ (గోత్రం పేరు)...... నామధేయవతి (పేరు) అహం మమోపాత్త దురితక్షయద్వారా <u>యావజ్జీవ సౌమాంగల్య సిద్ధ్యర్థం పుత్ర, పౌత్ర సంపత్సౌభాగ్య సిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమ వర్షాది పంచమ వర్ష పర్యంతం శ్రీ మంగగౌరీ వ్రతం కరిష్యే, అద్య శ్రీ మంగళగౌరీదేవతా ముద్దిశ్య శ్రీ మంగళగౌరీ దేవతా ప్రీత్యర్థం/</u>
<u>వర్షేప్రయుక్త వరలక్ష్మీ ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం భవిష్యోత్తర పురాణకల్పోక్త ప్రకారేణ</u> సంభవర్భిర్ధవై:

సంభవితానియమేన ధ్యానవాహనాది షోడోశోపచార పూజాం కరిష్యే.... (కలశంలో నీటిని ఉంగరం వేలుతో ముట్టుకోవాలి).

ఈ విధంగా సంకల్పం చెప్పుకొన్న, తర్వాత కలశపూజ చేయాలి. ఇందాకటి ఆచమన పాత్ర కాక రెండవ గ్లాసు/ పంచపాత్ర తీసుకోవాలి.

<u>కలశపూజ:</u>

పూజకు మాత్రమే ఉపయోగించే ఒక గ్లాసును గానీ, పంచపాత్రనుగానీ తీసుకుని, అందులో నీరుపోసి, అందులో అక్షతలను, పువ్వులు, తమలపాకులను ఉంచాలి. దానికి బయట మూడు వైపులా గంధాన్ని రాసి, కుంకుమను పెట్టాలి. ఈ విధంగా చేసి, దానిపై కుడిచేయినుంచి క్రింది శ్లోకాన్ని పఠించాలి.

"కలశస్య ముఖే విష్ణు కంఠే ఋద్రసమాశ్రిత:
మూలేతత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణ:స్థితా:
కుక్షౌతుస్సాగరస్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేదో స్సామవేదో హ్యథర్వణ:
అంగైశ్చ స్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితా:
అయాంతు గణపతి పూజార్థం దురితక్షయకారకా:
గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధూ కావేరి జలేస్మిన్ సన్నిధింకురు"

అంటూ శ్లోకాన్ని చదివి ఆ నీటిలో కుడిచేతి ఉంగరం వేలుతో శ్రీ అని మూడుసార్లు రాయాలి కలశంలోని నీటిని పుష్పముతో ముంచి భగవంతుడిపైన, పూజాద్రవ్యములపైన, పూజ చేయువారు తలపైన చల్లుకోవాలి.

(గమనిక:– పూజలో అవసరమైన సమయంలో ఈ కలశంలోని నీటినే ఉపయోగించాలి. ఆచమనం చేసేందుకు ఉపయోగించే జలాన్ని పూజకు ఉపయోగించరాదు. అలాగే కలశంలోని నీటిని ఆచమనమునకు ఉపయోగించరాదు. ఏ వ్రతం లోనైనా, పూజలోనైనా ఇది తప్పనిసరిగా పాటించవలసిన నియమం).
అదౌ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరష్యే.

అని కలశంలో నీటిని తాకాలి.

"వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ
నిర్విఘ్నం కుమేదేవో సర్వ కార్యేషు సర్వదా

ఆగచ్ఛ వరసిద్ధ వినాయక, అంబికా ప్రియనందన
పూజాగృహణ సుముఖ, నమస్తే గణనాయక"

అని పుష్పం గణపతి వద్ద ఉంచాలి. కాడ మనవైపు పట్టుకొని దేవునికి పువ్వులు సమర్పించాలి.
శ్రీ మహా గణాధిపతియే నమ:
ఆసనం సమర్పయామి (పువ్వు గణపతి వద్ద ఉంచాలి)

పాదయో: పాద్యం సమర్పయామి (కలశంలో నీళ్లు ఉద్దరిణతో
తసి గణపతికి చూపించి  గిన్నెలో విడిచి పెట్టాలి.
హస్తయో: అర్ఘ్యం సమర్పయామి  (  "  )
ముఖే ఆచమనీయ సమర్పయామి  (  "  )
శ్రీ మహాగణాధిపతియే నమ:
శుద్ధోదక స్నానం సమర్పయామి
(పువ్వుతో కలశంలో నీళ్లు స్వామి మీద చల్లాలి)
శ్రీ మహాగణపతియే నమ:
పంచామృత స్నానం సమర్పయామి
(పంచామృతాలను పువ్వుతో గణపతిపై చల్లాలి)
అనంతరం శుద్ధోదక స్నానం సమర్పయామి
(మళ్ళీ కలశంలో నీటిని పువ్వుతో గణపతిపైచల్లాలి)
శ్రీ మహాగణాధిపతియే నమ:
వస్త్రయుగ్మం సమర్పయామి
(చేసి ఉంచుకున్న పత్తి బిళ్ళలను (2) గణపతికి
సమర్పించాలి)
యజ్ఞోపవీతం సమర్పయామి
(పత్తితో చేసిన దండలాంటిది గణపతికి (1)సమర్పించాలి.
పుష్పాణి పూజయామి.
ఇప్పుడు పువ్వులు, అక్షింతలు, ఒకో నామం తరువాత గణపతికి
సమర్పించాలి.

ఓం సుముఖాయ నమ:
ఓం ఏకదంతాయ నమ:
ఓం కపిలాయ నమ:
ఓం గజకర్ణికాయ నమ:
ఓం లంబోదరాయ నమ:
ఓం వికటాయ నమ:
ఓం విఘ్నరాజాయ నమ:
ఓం గణాధిపాయ నమ:
ఓం ధూమకేతవే నమ:
ఓం వక్రతుండాయ నమ:
ఓం గణాధ్యక్షాయ నమ:
ఓం ఫాలచంద్రాయ నమ:
ఓం గజాననాయ నమ:
ఓం శూర్పకర్ణాయ నమ:
ఓం హేరంబాయ నమ:
ఓం స్కందపూర్వజాయ నమ:
ఓం శ్రీ మహాగణాధిపతయే నమ:
నానావిధ పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి
ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: ధూపమాఘ్రాపయామి
ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: దీపం దర్శయామి.
(అనంతరం స్వామివారి ముందు పండ్లుగాని బెల్లాన్ని గాని, నైవేద్యంగా ఉంచాలి)

"ఓం భూర్భువస్సువ: తత్సవితుర్వరేణ్యం,
భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్"

(నీరు నివేదన చుట్టూ చల్లుతూ) సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణమసి.... చేతిని 5 సార్లు ప్రసాదం చుట్టూ తిప్పుతూ స్వామికి చూపించాలి.

ఓం ప్రాణయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మాణ్యే స్వాహా
గుడ సహితఫల నివేదనం సమర్పయామి.
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (నీటిని పక్కనున్న పళ్ళెంలో వదలాలి).
ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: తాంబూలం సమర్పయామి.
తాంబూలానంతరం ఆచమనం సమర్పయామి.
(కర్పూరం వెలిగించి నీరాజనం ఇవ్వాలి)
ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: కర్పూర నీరాజనం సమర్పయామి
నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి!

మంత్ర పుష్పార్ధం పుష్పం సమర్పయామి
ఆత్మప్రదక్షిణ నమస్కారార్ధం అక్షతాన్ సమర్పయామి
సర్వోపచార పూజార్థం పుష్పాక్షతాన్ సమర్పయామి
అపరాధ నమస్కారాన్ సమర్పయామి (లెంపలు వేసుకోవాలి)
అనేక మయా చరిత గణపతి అర్చనేన భగవత:

<u>సర్వాత్మక:</u>
శ్రీ గణపతిర్ధేవతా సుప్రీత సుప్రసన్న వరదాభవతు॥
కుడిచేతిలో అక్షింతలు తీసుకుని ఒక పళ్ళెంలో ఎడం చేత్తో కలశంలోని నీళ్ళు పోస్తూ విడిచి పెట్టాలి. మమ ఇష్టకామ్యార్ధ సిద్ధిరస్తు శ్రీ గణపతి దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి। అని గణపతి దగ్గర ఉన్న పువ్వులు అక్షింతలు తీసుకుని శిరసున ధరించాలి.

"శ్రీ గణపతి దేవతాయై నమ: యధాస్థాన ముద్వాసయామి. శోభన కాలే పునరాగమనాయచ"
అని ఆ గణపతిని ఒకసారి కదిపి వదిలేయాలి (వేరే పళ్ళెంలో గణపతిని పెట్టి పూజించినట్టైతే ఆ పళ్ళాన్ని అక్కడ నుండి తీసి ప్రక్కన, కాస్త దూరంగా పెట్టేయాలి).

## అనంతరం శ్రీ మంగళగౌరీ దేవతా పూజా ప్రారంభ:

గౌరీ పూజను ఆ దేవికి సంబంధించిన మంత్రాలతో గాని/శ్రీ సూక్త మంత్ర విధానంగా గాని/పరంపరాగత (అమ్మలు అమ్మమ్మలు చేస్తూ వచ్చిన విధానం) విధానంలోగాని ఎవరికి ఏది సులువైతే ఆ విధానంలో చేయవచ్చు.

శ్రీ మహాలక్ష్మీ / శ్రీ మహగౌరీ పూజకు <u>పరంపరాగత విధానం</u> ఎవరిని పూజించినపుడు చివర ఆ పేరును పలుకుతూ పూజించాలి. తయారు చేసుకున్న తోరాలను అమ్మవారి ప్రక్కనే పెట్టి వాటికి కూడ పూజ చేయాలి.

"అదౌ శ్రీ మహగణపతి పూజానంతరం శ్రీ మహలక్ష్మీ/శ్రీ మంగళగౌరీ పూజా మారభేత్"! అని కలశానికి ఉంచుకున్న నీటిని ముట్టుకోవాలి.

## మంగళగౌరీ దేవతా స్థాపన మంత్రం :

"ఆం హ్రీం క్రం యం రం లం వం శం షం
నం క్షం హం స:
శ్రీ మంగళగౌరీ దేవతా స్థిరాభవతు,
సుప్రసన్నాభవతు,వరదాభవతు" (గౌరీదేవిని ప్రతిష్ఠించాలి/
వరలక్ష్మీ పూజకి కలశాన్ని పెట్టాలి.)
దీపస్త్వం బ్రహ్మరూపోసి జ్యోతిష్యాం ప్రభురవ్యయ:
సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చ దేహిమే॥

దీపదేవతాభ్యోన్నమ: (పుష్పములతో దీపమును అర్చించాలి) గౌరీదేవికి మండపాన్ని ఏర్పాటు చేసుక్నువారు ఆ మండపం పై కొంచెం పైకి మండపానికి చెయ్యి తగలకుండా ఒక పుష్పంతో అలా కప్పినట్లు ఉంచి ఈ స్థాపన మంత్రాన్ని చదవాలి.

"సకుంకుమ విలేపనామళిక చుంచి కస్తూరికాం
సమందహసి తక్షణాం సశరచాప పాశాంకుశాం
అశేష జన మోహినీం రుణమాల్య భూషోజ్జ్వలాం
జపాకుసుమ భాసురాం జపవిధౌ స్మరేదంబికాం
దేవీం షోడశ వర్షీయం శశ్వత్ సుస్థిర యౌవనామ్
బింబోష్టిం సుదలీం శుద్ధాం శరత్పద్మ నిభాననామ
శ్వేత చంప వర్ణాభ్యాం సునీలోత్సలలోచనామ్"
అని ఆ పువ్వును దేవి పాదాల వద్ద ఉంచాలి.

ధ్యానం:

"పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే।
నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవసర్వదా"

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీ మంగళగౌరీ దేవతాయై నమ:
ధ్యాయామి – ధ్యానం సమర్పయామి.
(చేతులు జోడించి కళ్ళుమూసుకుని దేవీ రూపాన్ని ధ్యానిస్తూ నమస్కారం చేయాలి. ఒక పుష్పం పాదాల వద్ద వుంచాలి) (కాడ మనవైపు ఉండేటట్లు)

ఆవాహనం:

"సర్వ మంగళ మాంగళ్యే విష్ణు వక్షస్థలాలయే
ఆవాహయామి దేవిత్వాం సుప్రీతా భవ సర్వదా"
(పుష్పం దేవికి చూపిస్తూ పాదాల వద్ద ఉంచాలి)
శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీ మంగళగౌరీ దేవతాయై నమ:
ఆవాహనం సమర్పయామి. (ఒక పువ్వు దేవి ముందు ఉ
ంచాలి)

సింహాసనం:

"సూర్యాయుత నిభస్ఫూర్తేస్ఫురద్రత్న విభూషితం।
సింహాసన మిదం దేవి స్థీయతాం సురపూజితే"
శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.
(కొన్ని పూలను దేవి ముందు ఉంచాలి)

పాద్యం:

"సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం
పాద్యం గృహాణ దేవిత్వం సర్వదేవ నమస్కృతే"
శ్రీమహాలక్ష్మీ దేవై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
పాదయో: పాద్యం సమర్పయామి
(పువ్వుతో కలశంలో నీటిని దేవునిపై చల్లాలి)

అర్ఘ్యం:

"శుద్ధోద కంచ పాత్రస్థ గంధ పుష్పాది మిశ్రితం
అర్ఘ్యం దాస్యామితే దేవి గృహాణ సురపూజితే"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / మంగళగౌరీ దేవతాయై నమ:
హస్తయో : అర్ఘ్యం సమర్పయామి
(పువ్వుతో నీళ్ళు చల్లాలి)

ఆచమనీయం:

"సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతం
గృహాణాచమనం దేవి మయాదత్త శుభప్రదే"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవ్యై నమ:
శుద్ధాచమనీయం సమర్పయామి
(ఉద్ధరణ/చెంచాతో నీరు తీసి అమ్మవారికి చూపించి అక్కడే ఉంచుకున్న కొత్త చిన్న గిన్నెలో వేయాలి. ఈ గిన్నెలో వేసిన పదార్థాలను తరువాత తీర్థంగా స్వీకరించాలి)

మధుపర్కం:

"స్వర్ణ పాత్రైస్సమానీతం దధి ఖండ మధుప్లుతం
మధుపర్కం గ్రహాణేదం మయాదత్తం సురేశ్వరీ"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీ మంగళగౌరీ దేవ్యై నమ:
మధుపర్కం సమర్పయామి.
(మధుపర్కం చెంచాతో అమ్మవారికి చూపించి ఇందాకటి గిన్నెలో వేయాలి)

పంచామృత స్నానం:

“పయోదధి ఘృతోపేతం శర్కరా మధు సంయుతం
పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే”

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
పంచామృత స్నానం సమర్పయామి
(పుష్పముతో పంచామృతాలను ఒకసారి చల్లి మిగిలిన దానిని ఇందాకటి గిన్నెలో వేయాలి)

శుద్ధోదక స్నానం:

“గంగాజలం మయానీతం మహాదేవ శిరస్థితం
శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరి”

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
శుద్ధోదక స్నానం సమర్పయామి.
(పూజకోసం ఉంచుకున్న కలశంలో నీళ్ళు పువ్వుతో జల్లాలి)

వస్త్రం:

“సురార్చితాంఘ్రి యుగళే దుకూల వసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే”

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
వస్త్రయుగ్మం సమర్పయామి.
(నిన్న చేసి ఉంచుకున్న బిళ్ళల లాంటి పత్తి రెండు అమ్మవారికి సమర్పించాలి) ఉంటే కొత్త బట్టలను, పసుపు పెట్టి తాంబూలం పెట్టి అమ్మవారికి సమర్పించవచ్చు.

యజ్ఞోపవీతం/ఉపవీతం:

"తప్తహేమ కృత, సూత్రం ముక్తాదామ విభూషితం
ఉపవీతమిదం దేవి గృహాణత్వం శుభప్రదే"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
ఉపవీతం సమర్పయామి.

(నిన్న పత్తితో చేసి ఉంచుకున్న దారాల వంటి, ముత్యాల దండ వంటి దానిని (1) ఉపవీతంగా

ఆభరణం:

"కేయూర కంకణే దివ్యహార నూపుర మేఖలా:
విభూషణ్యామూల్యాని గృహాణ ఋషి పూజతే"

శ్రీమహాలక్ష్మీ దేవై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
ఆభరణాన్ని సమర్పయామి.

(ఆభరణార్థం అక్షతాన సమర్పయామి అని అక్షింతలు వెయ్యాలి)
ఏదైనా కొత్త ఆభరణం కొనుక్కుంటే దానికి పసుపు పెట్టి అమ్మవారికి సమర్పించాలి.

గంధం:

"కర్పూరాదాగరు కస్తూరీ రోచనాదిభిరన్వితం
గంధం దాస్యామ్యహం దేవీ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
గంధం సమర్పయామి.

(పళ్ళెంలో తడిపి ఉంచుకున్న గంధం ముద్దను కొంచె తీసి అమ్మవారికి సమర్పించాలి)

<u>అక్షింతలు:</u>

"అక్షతాన్ ధవళాన్ దేవి శాలీయాన్ తండులాన్ శుభాన్
హరిద్రాకుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
అక్షతాన్ సమర్పయామి
(అక్షింతలు (కొంచెం) వేయ్యాలి)

<u>పుష్పములు / పుష్పమాలిక:</u>

"మల్లికా జాతి కుసుమ చంపకైర్వకుళైస్తథా శతపత్రైశ్చ
కల్హారై: పూజయామి హరిప్రియే"

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీ మంగళగౌరీ దేవతాయై నమ:
పుష్పాణి పూజయామి / పుష్పమాలికా సమర్పయామి.
(పువ్వుల దండగాని, పువ్వులుగాని అమ్మవారికి అలంకరించాలి)

<u>అధాంగపూజ</u> : (ఒక్కో నామం చెప్ప పువ్వులు పూజ చేస్తూ ఉండాలి)

| | |
|---|---|
| చంచలాయై నమ: : | పాదౌ పూజయామి |
| చపలాయై నమ: | జానునీ పూజయామి |
| పీతాంబర ధరాయై నమ: | ఊరూ పూజయామి |
| మలయవాసిన్యై నమ: | కటిం పూజయామి |
| మదన మాత్రే నమ: | స్తనౌ పూజయామి |
| లలితాయై నమ: | భుజద్వయం పూజయామి |
| కంబు కంఠ్యై నమ: | కంఠం పూజయామి |

సుముఖాయై నమః ముఖం పూజయామి
శ్రీయై నమః ఓష్టౌ పూజయామి
సునాసికాయై నమః నాసికాం పూజయామి
సునేత్రాయై నమః నేత్రే పూజయామి
రమాయై నమః కర్ణౌ పూజయామి
కమలాయై నమః శిర: పూజయామి
శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: సర్వాణ్యంగాని పూజయామి

## శ్రీగౌరీ అష్టోత్తర శతనామ పూజా ప్రారంభ:

ప్రతీనామం తరువాత పసుపుతోగాని కుంకంతోగాని పూజించాలి.

అష్టోత్తరం :

ఓం శ్రీ గౌర్యై నమః
ఓం గణేశజనన్యై నమః
ఓం గుహాంబికాయై నమః
ఓం జగన్నేత్రైనమ ః
ఓం గిరితనూభవాయై నమః
ఓం వీరభద్ర ప్రసువే నమః
ఓం విశ్వవ్యాపిణ్యై నమః
ఓం విశ్వరూపిణ్యై నమః
ఓం అష్టమూర్త్యాత్మకాయై నమః
ఓం అష్టదారిద్ర్యశమన్యై నమః
ఓం శివాయై నమః
ఓం శాంభవ్యై నమః
ఓం శాంకర్యై నమః
ఓం బాలాయై నమః ఓం భవాన్యై నమః
ఓం హైమవత్యై నమః
ఓం పాపనాశిన్యై నమః
ఓం పార్వత్యై నమః
ఓం నారాయణాంశజామ నమః

ఓం నిత్యాయై నమః
ఓం నిర్మలాయై నమః
ఓం అంబికాయై నమః
ఓం హేమాద్రిజాయై నమః
ఓం వేదాంత లక్షణాయై నమః
ఓం కర్మ బ్రహ్మమయ్యై నమః
ఓం గంగాధర కుటుంబిన్యై నమః
ఓం మృడాన్యై నమః
ఓం ముని సంసేవ్యాయై నమః
ఓం మానిన్యై నమః
ఓం మేనకాత్మజాయై నమః
ఓం కుమార్యై నమః
ఓం కన్యకాయై నమః
ఓం దుర్గాయై నమః
ఓం కలిదోష విఘతిన్యై నమః
ఓం కాత్యాయన్యై నమః
ఓం భద్రదాయిన్యై నమః
ఓం మాంగల్యదాయిన్యై నమః
ఓం సర్వమంగళాయై నమః
ఓం మంజుభాషిన్యై నమః
ఓం మహేశ్వర్యై నమః
ఓం మహామాయాయై నమః
ఓం మంత్రారాధ్యాయై నమః

ఓం మహాబలాయ నమః
ఓం సత్యై నమః
ఓం సర్వమయ్యై నమః
ఓం సౌభాగ్యదాయై నమః
ఓం కామకలనాయై నమః
ఓం కాంక్షితార్ధ ప్రదాయై నమః
ఓం చంద్రార్క యుత తాటాంకాయై నమః
ఓం చిదంబర శరీరిణ్యై నమః
ఓం శ్రీ చక్రవాసిన్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం కామేశ్వర పత్యై నమః
ఓం కమలాయై నమః
ఓం మురారి ప్రియార్ధాంగ్యై నమః
ఓం పుత్రపౌత్ర పరప్రదాయై నమః
ఓం పుణ్యాయై నమః
ఓం కృపాపూర్ణాయై నమః
ఓం కళ్యాణ్యై నమః
ఓం అచింత్యాయై నమః
ఓం త్రిపురాయై నమః
ఓం త్రిగుణాంబికాయై నమః
ఓం పురుషార్ధ ప్రదాయై నమః
ఓం సర్వ సాక్షిణ్యై నమః
ఓం శకాంక రూపిణ్యై నమః

ఓం సరస్వత్యై నమః
ఓం విరాజాయై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం ప్రత్యంగిరాంబికాయై నమః
ఓం ఆర్యాయై నమః
ఓం దాక్షాయిన్యై నమః
ఓం దీక్షాయై నమః
ఓం సర్వో మోత్తమాయై నమః
ఓం శివనాభి నామధేయాయై నమః
ఓం శ్రీ విద్యాయై నమః
ఓం ప్రణావార్ధ స్వరూపిణ్యై నమః
ఓం హ్రీంకార్యై నమః
ఓం నాదరూపాయై నమః
ఓం సుందర్యై నమః
ఓం షోడశాక్షరదేవతాయై నమః
ఓం మహాగౌర్యై నమః
ఓం శ్యామలాయై నమః
ఓం చండ్యై నమః
ఓం భగమాలిన్యై నమః
ఓం భగళాయై నమః

ఓం మాతృకాయై నమః
ఓం శూలిన్యై నమః
ఓం అమలాయై నమః
ఓం అన్నపూర్ణాయై నమః
ఓం అఖిలాగమ సంస్తుత్యాయై నమః
ఓం అంబాయై నమః
ఓం భానుకోటి సముద్యతాయై నమః
ఓం వరాయై నమః
ఓం శీతాంశూకృత శేఖరాయై నమః
ఓం సర్వకాల సుమంగళ్యై నమః
ఓం సోమ శేఖర్యై నమః
ఓం అమర సంసేవ్యాయై నమః
ఓం అమృతైశ్వర్యై నమః
ఓం సుఖసచ్చిచ్ఛుదారసారాయై నమః
ఓం బాల్యారాధితభూతిదాయై నమః
ఓం హిరణ్యాయై నమః
ఓం సూక్ష్మాయై నమః
ఓం హరిద్రాకుంకుమారాధ్యాయై నమః
ఓం సర్వభోగ ప్రదాయై నమః
ఓం మార్కండేయ వరప్రదాయై నమః
ఓం శ్రీ మంగళ గౌరీ దేవతాయై నమః
హ్రీం శ్రీం మంగళగౌర్యై నమః

ఇతి శ్రీ మంగళగౌరీ అష్టోత్తరం సంపూర్ణం

ధూపం:

“దశాంగం గుగ్గులోపేతం సుగంధంచ మనోహరం
ధూపందాస్యామితే దేవి గృహాణ త్వం శుభప్రదే”

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: ధూపమాఘ్రపయామి.

(అగరొత్తులు లేదా ధూప్‌స్టిక్ వెలిగించి దేవునికి ధూపం చూపించాలి)

దీపం:

“ఘృతాక్తవర్తి సంయుక్తాం అంధకార వినాశకం
దీపం దాస్వామితే దేవి గృహాణ ముదితాభవ”

శ్రీమహాలక్ష్మీ దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: సాక్షాత్ దీపం దర్శయామి.

(దీపాన్ని చూసి నమస్కారం చేసి, కొద్దిగా అక్షింతలు పువ్వులు దీపం దగ్గర వేయాలి)

నైవేద్యం:

కొబ్బరికాయకొట్టి చిప్పలను, నీటిని, అరటిపళ్ళు, పులగం అన్నింటిని (ఇంకా ఏమైె పదార్థాలు చేసి ఉంటే వాటిని, అక్కడ అమ్మవారి ముందు కొంచెం జాగా చేసి, పళ్లాలు అవి పక్కకి జరిపి (దేవుని పీఠం మీద కాకుండ కొంచెం దూరంగా)

కింద ఒక్క నీళ్ళ చుక్క జల్లి (పైన చెప్పినవన్నీ) పెట్టాలి. కలశంలో నీళ్ళు పువ్వుతో ఆ పదార్ధాల చుట్టూ జల్లుతూ........ "ఓం భూర్భువస్సువ: ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి, ధీయోయోన ప్రచోదయాత్, సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతో పస్తరణ మసి". శ్రీమహాలక్ష్మి దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: కదళీఫల నారికేళ సహిత మహానివేదనం సమర్పయామి.... అని చెప్పి ఐదుసార్లు పదార్ధాలను చూపిస్తూ కుడిచెయ్యి తిప్పాలి.

ఓం ప్రాణాయస్వాహా ! అంటూ పదార్ధాలను అమ్మవారి అందించినట్లు కుడి చెయ్యితిప్పాలి.

ఓం అపానాయ స్వాహా!

ఓం వ్యానాయ స్వాహా!

ఓం ఉదానాయ స్వాహా!

ఓం సమానాయ స్వాహా!

మళ్ళీ కలశలో నీళ్ళు ఉద్ధరణతో తీసి అమ్మవారికి చూపించి "మధ్యే మధ్యే పానీయం సమర్పయామి". అని చెప్పి ఆ నీటిని (ఇందాక పంచామృతాలు అని వేసిన) ఆ చిన్న గిన్నెలో వెయ్యాలి. ఇప్పుడు మంత్రం చెప్పకుండా మళ్ళీ ఐదుసార్లు నైవేద్యాన్ని అమ్మవారికి చేతితో చూపించాలి.

శ్రీమహాలక్ష్మి దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: హస్తౌ ప్రక్షాళయామి - పాదౌ ప్రక్షాళయామి, ముఖే

ఆచమనీయం సమర్పయామి:
అంటూ కలశంలో నీటిని ఉద్ధరిణతో తీసి దేవికి చూపించి ఆ గిన్నెలో వదలాలి.

<u>తాంబూలం:</u>

"పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతి గృహ్యతాం"
శ్రీమహాలక్ష్మి దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: తాంబూలం సమర్పయామి.
(3 లేక 5 ఆకులు 2 వక్కలు పెట్టి అమ్మవారికి ఇచ్చినట్లుగా చూపించి ఆ పక్కనే పెట్టాలి)
<u>నీరాజనం:</u>

(హారతి ఇచ్చే దానిలో కర్పూరం వేసి వెలిగించి కుడిచేత్తో హారతిని దేవుని చుట్టూ (గడియారపు దిశలో) తిప్పుతూ ఎడమ చేతితో గంట వాయించాలి).

"నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం
తుభ్యబ దాసౌమ్యహం గృహాణత్వం విష్ణు వల్లభే"
శ్రీమహాలక్ష్మి దేవ్యై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ: కర్పూర నీరాజనం సమర్పయామి.
(గంట కింద పెట్టి ఎడం చేత్తో హారతి పట్టుకుని కుడిచేత్తో దేవికి చూపించి ఒక్క నీళ్ళచుక్క ఆ హారతి కాడమీద చల్లి కింద పెట్టి కళ్లకుద్దుకోవాలి.

మంత్రపుష్పం:- లేచి నిలబడి చేతిలో పువ్వులు పెట్టుకుని (అవకాశం ఉన్నవారు, వచ్చినవారు పెద్ద మంత్రపుష్పమో, చిన్న మంత్రపుష్పమో చదవవచ్చు రానివారు)

"పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయాణప్రియే దేవి సుప్రీతా భవసర్వదా"

(అని చదవవచ్చు) ఆ తరువాత:

కాత్యాయనాయ విద్మహే కన్యాకుమారి ధీమహి
తన్నోదుర్గి ప్రచోదయాత్
తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి
తన్నో రుద్ర ప్రచోదయాత్
మహాలక్ష్మీచ విద్మహే విష్ణు పత్నీచ ధీమహి
తన్నో లక్ష్మి ప్రచోదయాత్"

(పువ్వులను అమ్మవారి మీద వేసి నమస్కారం చేసుకుని అక్షంతలు కొన్ని చేతిలోకి తీసుకు (గడియారపు దిశలో) తిరుగుతూ క్రింది మంత్రం చెప్పుకోవాలి.

ఆత్మ ప్రదక్షిణం:

"యానికానిచ పాపాని జన్మాంతరకృతానిచ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాప కర్మాహం పాపాత్మ పాపసంభవ:
త్రాహిమాం కృపయాదేవీ శరణాగత వత్సలా

అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్యభావేన శ్రీ గిరీ రక్షమాం సదా”
శ్రీమహాలక్ష్మీ దేవై నమ: / శ్రీమంగళగౌరీ దేవతాయై నమ:
ఆత్మప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.
(అని ఆ అక్షింతలను దేవికి సమర్పించాలి)

మరల ఆసనం మీద కూర్చుని దేవి దగ్గర ఉన్న తోరలలో ఒకదానిని దేవికి సమర్పించి రెండవది తీసుకుని కుడి చేతికి కట్టుకుంటూ....
“బధ్నామి దక్షిణహస్తే నవ సూత్రం శుభప్రదం
“పుత్ర పౌత్రాభివృద్ధించ సుసౌఖ్యం దేహిమే రమే!” అనే ఈ మంత్రాన్ని చదువుకోవాలి”

<u>కథ:</u>

ఇప్పుడు జ్యోతులను వెలిగించి, కుడిచేతిలో అక్షింతలు పట్టుకుని అదే కుడి చేత్తో కాటిక పారించడానికి పెట్టుకున్న ఇత్తడి గరిటెనో కత్తినో జ్యోతి దీపాల మసి గరిటకు అంటేలా బోర్లించి పట్టుకోవాలి. కథ చదువుతున్నంత సేపూ అలా గరిట ఆ జ్యోతిల మీద పట్టుకునే ఉండాలి. గరిట కిందికి జారి జ్యోతులు ఆరిపోకుండా చూసుకోవాలి. ఇప్పుడు మంగళగౌరీ పాటగాని, కథగాని చదువుకోవాలి.

# మంగళగౌరీ వ్రత కథ:

పూర్వం జయపాలుడనే రాజు ఉండేవాడు. ఆయన మహిష్మతీ నగరాన్ని పరిపాలించేవాడు. నిత్యం ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వారి అభివృద్ధికై కృషి చేస్తుండేవాడు. ఆయన భార్య కూడా సౌశీల్యవతి. వారిది ఎంతో అనుకూల దాంపత్యం. నిత్యం దైవచింతనతో గడుపుతుండేవారు. ప్రజలందరూ ప్రభువుల మంచితనాన్ని గురించి వేనోళ్ళ చెప్పుకుంటూండేవారు. అయితే వారికి సంతానం లేదు. వారు ఈ విషయమై తీవ్రంగా బాధపడుతుండేవారు. సంతానం కోసం ఎన్నో వ్రతాలు చేశారు. నోములు నోచారు. పుణ్యక్షేత్రాలను దర్శించారు. అతిథి అభ్యాగతులను పూజించారు. వీటన్నింటి ఫలితంగా వారిపై పరమేశ్వరునకు కరుణ కలిగింది.

పరమేశ్వరుడు ఒక వృద్ధ జంగమ భిక్షువు వేషం ధరించి అంత:పురం ముందుకు, మధ్యాహ్న సమయంలో వచ్చి, “భవతీ భిక్షాం దేహి...” అని అడిగాడు. అంత:పురంలోని రాణి భిక్ష తీసుకుని వచ్చేలోగానే జంగం వెళ్ళిపోయాడు. ఇలాగే రెండు రోజులు గడిచిపోయింది. భిక్షువుకు భిక్ష అందించలేకపోతున్నందుకు దు:ఖించిన రాణి, ఈ విషయాన్ని రాజుకు తెలుపగా, ఆ జంగం దొర వచ్చే సమాయానికంటే

మందే ద్వారం వద్ద సిద్ధంగా నిలబడి, ఆయన రాగానే భిక్షం వేయమని సలహా ఇచ్చాడు. మరునాడు రాణి అదేవిధంగా చేసింది. భిక్షువు వచ్చి "భగవతీ! భిక్షాం దేహి!" అనగానే భిక్షం తీసుకుని వచ్చింది అయితే.

రాణి ముఖాన్ని చూసినంత మాత్రాన్నే తనకు సంతానం లేదని గ్రహించిన భిక్షువు సామాన్యుడు కాదని గ్రహించిన రాణి, జంగమదొర పాదాలపై "స్వామీ! తేజోవంతులైన మీరు సామాన్యులు కారు. మాకు సంతానం కలిగే భాగ్యాన్ని ప్రసాదించండి" అంటూ వేడుకుంది. అందుకు "తల్లీ! చింతించవద్దు... ఇక్కడికి సమీపంలోని అరణ్యంలో భవానీ మాత ఆలయం ఉంది. నీ భర్తను అక్కడికి తీసుకువెళ్ళి భవానీదేవిని పూజించమను... మేలు జరుగుతుంది" అని జంగమ వేషంలో వున్న పరమేశ్వరుడు పలికి అంతర్ధానమయ్యాడు.

జరిగినదంతా భర్తకు తెలిపింది రాణి. రాజు సంతోషానికి అవధుల్లేవు. జంగమదొర చెప్పిన ప్రకారం, ఒకనాడు రాజు అరణ్యములోకెళ్ళి భవానీ దేవి ఆలయాన్ని వెతికి, శుభ్రపరచి దేవిని పూజించి, ప్రార్థించాడు. రాజు చేసిన పూజలకు మెచ్చి భవానీదేవి ప్రత్యక్షమై, ఏం కావాలో

కోరుకోమంది. అందుకు రాజు సంతాన భాగ్యమును కలిగించమని వేడుకున్నాడు. అందుకు భవానీదేవి. "అచిర కాలంలోనే వైధవ్యము పొందే కుమార్తె కావలెనా? లేక అల్పాయుష్కుడైన, సజ్జనుడైన కుమారుడు కావలెనా?" అని ప్రశ్నించింది. కుమారుడు కావలని రాజు కోరుకున్నాడు. "అలాగే! ఈ ఆలయానికి వెనుక భాగంలో నున్న చూతవృక్షము దగ్గరకు వెళ్ళి, ఒక పండును కోసుకుని వెళ్ళి నీ భార్యకు యివ్వు, నీకు పుత్ర సంతానం కలుగుతుంది". అని పలికి భవానీదేవి అంతర్ధానం అయింది.

అమ్మవారు పలికిన ప్రకారం, రాజు ఆలయం వెనుక భాగానికెళ్ళి చూతవృక్షాన్ని చూశాడు. ఆ వృక్షం ఫలములతో నిండి ఉంది. రాజు అత్యాశతో చెట్టుకున్న ఫలములన్నీ కోసుకుని వడిలో వేసుకుని, అంత:పురం చేరాడు. పండ్లు ఇవ్వడానికి ఒడిని తీయగా కేవలం ఒక్క పండు మాత్రమే కనబడింది. ప్రాప్తం ఇంతేననుకుని ఆ పండును రాణికి ఇచ్చాడు. భవానీదేవి అనుగ్రహంతో రాణి గర్భం దాల్చింది. తేజోరూపుడైన కుమారుడు జన్మించినాడు. ఆ బాలుడికి "శివధర్ముడు" అని నామకరణం చేశాడు. ఆ బాలుడు దిన దిన ప్రవర్ధమానమవుతూ పెరగసాగాడు. ఈ విధంగా బాలుడికి పదిహేను సంవత్సరాల వయస్సు వచ్చింది.

ఇలాంటి స్థితిలో ఓరోజు రాణికి స్వప్నం వచ్చింది. స్వప్నంలో ఎవరో అజ్ఞాత వ్యక్తి దర్శనమిచ్చి, "నీ కుమారుడు ఇంకొక సంవత్సరము ఆయుస్సు మాత్రమే ఉంది..." అని పలికాడు. దాంతో రాణి దిగులుతో ఏడవసాగింది.

వివాహం చేసినట్లయితే ఆయుర్దాయం పెరుగుతుందనే ఆలోచనలు కూడా చేశారు. ఒకనాడు కొడుకు శివధర్ముడికి తల అంటుతూ ఆయుస్సు తీరుతోందని బాధతో ఏడవ సాగింది. రాణి కంటి నుండి వెలువడిన నీళ్ళు శివధర్ముడిపై పడి, "ఎందుకు ఏడుస్తున్నా"వంటూ తల్లిని నిలదీశాడు. విషయం శివధర్ముడికి తెలిపింది. విషయం తెలుసుకున్న శివధర్ముడు – "తల్లీ! నాకు మేనమామను తోడిచ్చి పంపు. నేను కాశీయాత్ర చేసి గంగాస్నానం చేసి, ఆయుష్షు పెంచుకుని, నిండు ఆయుర్దాయంతో తిరిగి వస్తాను." అని పలికాడు.

అందుకు రాజు, రాణి అంగీకరించడంతో శివధర్ముడు మేనమామను వెంటబెట్టుకుని కాశీకి ప్రయాణమయ్యాడు. మార్గమధ్యంలో ప్రతిష్ఠాపురంలోని ఒక పుష్పవనంలో వారు విశ్రమించారు. అక్కడ కొందరు కన్యలు ఆటలాడుకుంటూ చివరకు విభేదములు ఏర్పడి తిట్టుకొనడం ప్రారంభించారు. అందులో ఒక కన్య – "నన్ను తిట్టకు. నా తల్లి మంగళగౌరి

భక్తురాలు. మా ఇంట్లో అటువంటివారు వుండరు" అని వారించింది. ఈలోగా సుశీల అనే కన్య, తన తండ్రితో కలిసి, ఆలయ పుష్పవనంలోని ఆలయానికి వచ్చారు. సుశీల తండ్రి, "నా కుమార్తెకు వివాహ వయస్సు సమీపించినది. మంచి భర్త లభించినట్లు దీవించ"మంటూ వేడుకున్నాడు.

"శివధర్ముడు" అనే యువకుడు బాటసారిగా ప్రస్తుతం ఈ పుష్ప వనంలో విశ్రాంతి తీసుకుంటూ వున్నాడు. అతను నీ కుమార్తెకు తగిన భర్త" అని ఆకాశవాణి పలికింది.

ఈ మాటలను విని సుశీల తండ్రి, శివధర్ముడిని కలుసుకుని తన కుమార్తెనిచ్చి వివాహం జరిపించి ఇంటికి తీసుకెళ్ళాడు. ఆరోజు రాత్రి దంపతులు నిద్రిస్తున్న సమయంలో నూతన వధువైన సుశీలకు మంగళగౌరి సాక్షాత్కరించి.

"నీ భర్త అల్పాయుష్కుడు. నేటితో అతని ఆయుర్దాయం ముగిసింది. కొద్దిసేపటికి కృష్ణసర్పం ఒకటి వచ్చి నీ భర్తను కాటు వేయబోతోంది. నీవు పాలు వున్న ఒక కలశమును తెచ్చి దాని ముందు ఉంచు. అది పాలు త్రాగేందుకు అందులోకి ప్రవేశించగానే కలశం మూతపైన గుడ్డను వేసి గట్టిగా కట్టు. రేపు ఉదయాన్నే దాన్ని మీ అమ్మకు వాయనంగా ఇవ్వు. ఈవిధంగా చేస్తే నీ భర్త గండం గట్టెక్కుతుంది" అని పలికింది.

ఈ స్వప్న వృత్తాంతంతో, ఉలిక్కిపడి నిద్రలేచిన సుశీలకు తన భర్తను కాటువేయడానికి వస్తోన్న కృష్ణ సర్పం కనిపించింది. భయపడక స్వప్న వృత్తాంతం ప్రకారం పామును బంధించి నిద్రకు ఉపక్రమించింది. కొద్దిసేపటికి శివధర్ముడికి మెలకువ వచ్చి ఆకలిగా వుందని చెప్పడంతో, సుశీల అల్పాహారాన్ని భర్తకు అందించింది. శివధర్ముడు అల్పాహారాన్ని భుజించి తన చేతికి ఉన్న ఉంగరాన్ని తీసి సుశీలకు తొడిగాడు. ఇద్దరూ నిద్రించారు. మరునాడు తెల్లవారుఝామునే భార్యకు తెలపకుండా శివధర్ముడు మేనమామతో కలిసి కాశీయాత్రకు వెళ్ళిపోయాడు. నిదురనించి లేచి భర్త కనబడక దిగులు చెందిన సుశీల కలశాన్ని తల్లికి వాయనం ఇవ్వగా, ఆమె దానిని తెరిచి చూస్తే అందులో ముత్యాలహారం ప్రత్యక్షం కాగా, దానిని సుశీలకే యిచ్చింది. భర్త జాడ తెలియక దిగులు చెందిన సుశీల భర్త కోసం ఎదురుచూస్తూ ఒక అన్నసత్రమును ఏర్పాటుచేసి, బాటసారులను అన్న, వస్త్ర తాంబూల దానాలు చేస్తూ గడపసాగింది. కాశీ యాత్రను ముగించుకుని, తిరుగు ప్రయాణంలో సుశీల నడుపుతున్న సత్రానికి శివధర్ముడు మేనమామతో కలిసి చేరుకున్నాడు. సుశీల తన భర్తను గుర్తించింది. సుశీల చేతి వ్రేలికి ఉన్న ఉంగరాన్ని, సుశీల తన భార్య అని, జరిగిన వృత్తాంతాన్ని శివధర్ముడు గుర్తుకు తెచ్చుకున్నాడు. సుశీల భర్తను తీసుకుని తల్లిదండ్రుల వద్దకు

వెళ్ళగా, తల్లి ఆమెతో మంగళగౌరీ వ్రతాన్ని చేయించి, భర్తతో పాటూ అత్తవారింటికి సాగనంపింది.

సుశీలను వెంటబెట్టుకుని శివధర్ముడు తన రాజ్యానికి చేరి, తల్లిదండ్రులకు నమస్కరించి జరిగిన సంగతంతా వివరించాడు. ఈ విషయం తెలుసుకున్న రాజు దంపతుల ఆనందానికి అవధుల్లేవు. మంగళగౌరీ దేవిని కొనియాడుతూ యథావిధిగా ఐదు సంవత్సరముల పాటు వ్రతాన్ని ఆచరింపజేశారు. కనుక ఈ వ్రతాన్ని ఎవరైతే భక్తిశ్రద్ధలతో చేస్తారో వారికి  వైధవ్యం ప్రాప్తించదు. సకల సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగుతూ జీవితం గడుపుతారు.

హ్రీం శ్రీం మంగళగౌరీ వ్రత కథ సమాప్తం!

ఈ విధంగా పాటగానీ, కథగానీ పూర్తిచేసిన అనంతరం  కాస్తచల్లారిన తరువాత మసిపట్టిన కత్తిపై నేతిచుక్కను వేసి, కాటుకను తయారుచేయాలి. కాటుకను ముందుగా మంగళగౌరికి సమర్పించి తాము పెట్టుకోవాలి. కథ చదవడం అయిపోయేసరికి జ్యోతులు వెలగడం కూడా అయిపోతే గరిట తీసేయవచ్చు లేకపోతే జ్యోతులు వెలిగినంత సేపూ కాటిక పారించాలి. కాస్త చల్లారిన తరువాత ఆ కాటిక పారిన గంటకు చివర ఒక్క నేతిచుక్క వేసి మధ్యవేలుతో

అరగదీసినట్టుగా చేసి మంగళగౌరీదేవికి చూపించి పూజచేసినవారు కళ్ళకు పెట్టుకోవాలి. ముందుగా ఒక పళ్ళెంలో కొంచెం శెనగలు పోసి తాంబూలం పెట్టి గౌరీదేవికి వాయినం ఇవ్వాలి.

<u>క్షమాపణం:</u>

"మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరీ
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే
అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయాచ
శ్రీ వరలక్ష్మి దేవతా/శ్రీమంగళగౌరీదేవతా సుప్రీతా
సుప్రసన్నో భవతు:"

అని పై మంత్రం చదివి కుడి చేతిలో అక్షింతలు వేసుకుని ఎడం చేతిలో నీళ్ళు తీసుకుని కుడి చేతిలో పోస్తు అక్షింతలను నీటిని పళ్ళెంలో విడిచి పెట్టాలి. చివరగా వంగి నమస్కరిస్తూ

"యదక్షర పద భ్రష్టత్వం మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యాతాం దేవి మంగళగౌరీ వరలక్ష్మి
నమోస్తుతే"

అంటూ తెలిసి తెలియక చేసిన తప్పులను మన్నించమంటూ లెంపలు వేసుకుని దేవిదగ్గర కుంకుమ నుదుట/పాపిట/మంగళ సూత్రాలకు పెట్టుకొని లేవాలి.

తల్లికి మిగిలిన ముత్తైదువులకు కాళ్ళకి పసుపురాసి బొట్టుపెట్టి కాటుక (ఇందాక జ్యోతుల మీద పారించినది) ఇచ్చి, వాయినం

సర్దుకుని వారికి అందిస్తూ ఇలా చెప్పాలి. ప్రతీ ఒక్కరికి కూడా (ఐదుగురు ముత్తైదువులకు చెప్పాలి).

ఇప్పుడు వాయినం ఇచ్చేవారు పుచ్చుకునే వారు క్రింది విధంగా చెప్పాలి.

ఇచ్చేవారు : ఇస్తినమ్మ వాయినం! (అనాలి)

పుచ్చుకోనేవారు : పుచ్చుకొంటినమ్మ వాయినం! (అని అనాలి) అని మూడుసార్లు చెప్పాలి. నాల్గవసారి

ఇచ్చేవారు : నా చేతి వాయినం అని వాయినం చేతికి ఇచ్చేయాలి.

పుచ్చుకునేవారు: నేనమ్మా మంగళగౌరీ అంటు వాయినం తీసుకుని అక్షింతలు వేసి ఆశీర్వదించాలి. ఇచ్చేవారు

ముత్తైదువుల పాదాలకు నమస్కరించాలి.

ఉదయమే ఐదుగురు ముత్తైదువులకు ఇవ్వడానికి వీలు పడకపోతే గౌరీదేవికి ఇచ్చేసి పూజ పూర్తిచేసి సాయంకాలం సూర్యాస్తమానం కాకుండా వాయినాలు ఇచ్చుకోవచ్చు. (భోజనానికి ముందే పూర్తి చేయడం అన్ని విధాల మంచిది).

సర్వేజనా సుఖినోభవంతు

ఓం శాంతిః శాంతిః శాంతిః

# వరలక్ష్మీ వ్రతం

ఈ పూజకూడా అచ్చంగా ముందు చెప్పిన విధంగానే చేసుకోవాలి. కాని ఈ వరలక్ష్మీ వ్రతానికి జ్యోతులు, ముత్తైదువుల సంఖ్యలో నియమం ఉండవు. ప్రతీ సంవత్సరం పౌర్ణమికి ముందుగా వచ్చే శుక్రవారంనాడు మహాలక్ష్మీదేవికి బెల్లం పరవాణ్ణం గాని, పూర్ణంతో చేసిన వంటకాలు గాని వారివారి శక్తానుసారంగా 3/5/9 చొప్పున తయారు చేసుకొని నివేదించుకోవచ్చు. ఇక పూజలో లక్ష్మీ రూపమైన బంగారం, వెండి వస్తువలకు గాని, లక్ష్మీరూపులకుగాని మహాలక్ష్మీ సింహాసనానికి గాని చేస్తారు. ఈ వరలక్ష్మీ వ్రతానికి కలశం కూడా ఏర్పాటు చెయ్యాలి. కలశంలో బియ్యం పోసి గాని, నీళ్ళు పోసి రూపాయి బిళ్ళ వేసిగాని పెట్టుకోవచ్చు ఆ కలశం మీద కొబ్బరికాయ నిడువుగా ముచిక పైకి వచ్చే విధంగా పెట్టి ఎరుపు జాకెట్టు గుడ్డను త్రికోణంగా మడిచి ఆ ముచిక మీద టోపీలా పెట్టాలి (లేదా కలశం మీద త్రికోణాకారంగా మడిచిన గుడ్డను పెట్టి దాని మీద కొబ్బరికాయను పడుకో బెట్టినట్టుగా కూడ పెట్టవచ్చు. ఈ కలశం ఏర్పాటు వారి వారి

ఇంటి ఆచారాన్ని బట్టి చెయ్యడం మంచిది) కలశానికి వాడవలసిన చెంబు వెండి, రాగి, ఇత్తడి, ఏదైనా పరవాలేదు. కొనుకున్న కొత్త వస్త్రాలకు, కొత్త బంగారు/వెండి వస్తువులకు పసుపుపెట్టి దేవికి సమర్పించాలి.

ఇక పూజా నియమాలు, సామాగ్రి పూజా విధానం అంతా ముందు చెప్పిన విధంగానే. లక్ష్మీ అష్టోత్తరనామాలు క్రింద ఇవ్వడం జరిగింది. పూజ పూర్తయిం తరువాత జ్యోతులు లేవు కాబట్టి చేత్తో అక్షింతలు పట్టుకొని చక్కగా శ్రద్ధగా కథ చదువుకుని అక్షింతలను అమ్మవారి మీద కొన్ని వేసి, మిగిలినవి చేసుకొన్నవారు, ఇంటిలోనివారు శిరస్సున ధరించాలి. పొద్దున్న దేవుని దగ్గర సమర్పించిన వస్త్రాలు , నగలు / లక్ష్మీరూపుకు పసుపు తాడుకట్టి ధరించాలి సాయంకాలం వీలైనంత మంది ముత్తైదువలను ఆహ్వానించి వాయన, తాంబూలాలను శక్త్యానుసారంగా ఇవ్వాలి. ఈ వాయనాలకు/తాంబూలకు ఇచ్చేవారు పుచ్చుకునే వారు మంత్రమేమి చెప్పక్కరలేదు. బొట్టుపెట్టి ఇవ్వడమే.

## శ్రీ లక్ష్మి అష్టోత్తర శతనామావళి:

ప్రతి నామమునకు ముందు ఓం అనియు చివర నమ: అనియు పఠించవలెను.

ఓం ప్రకృత్యై నమ:
వికృత్యై
విద్యాయై
సర్వభూతహిత
ప్రదాయై
శ్రద్ధాయై
సురభ్యై
పరమాత్మికాయై
వాచేనమ:
పద్మాలయాయై
శుచ్యై
స్వాహాయై
స్వధాయై
సుధాయ్యై
ధన్యాయై
హిరణ్యాయై
ఓం లక్ష్మ్యై నమ:
నిత్యపుష్టాయై
విభావర్యై
అదిత్యై
దిత్యై
దీప్తాయై
రమాయై
వసుధాయై
వసుధారిణ్యై
కమలాయై
కాంతాయై
కామాక్ష్యై
క్రోధసంభవాయై
అనుగ్రహప్రదాయై
బుద్ద్యై
హరివల్లభాయై
ఓం అశోకాయై నమః
అమృతాయై

దీప్తాయై
లోకశోక వినాశిన్యై
ధర్మనిలయాయై
కరుణాయై
లోకమాత్రే
పద్మప్రియాయై
పద్మహస్తాయై
పద్మాక్ష్యై
పద్మ సుందర్యై
పద్మోద్భవాయై
పద్మముఖ్యై
రమాయ
పద్మమూలధారాయై
పద్మిన్యై
పద్మగంధిన్యై
పుణ్యగంధాయై
సుప్రసన్నాయై
ఓం ప్రసాదాభిముఖ్యై నమః
ప్రభాయై
చంద్రవదనాయై
చంద్రాయై
చంద్రసహోదర్యై
చతుర్భుజాయై
చంద్రరూపాయై
ఇందిరాయై
ఇందుశీతలాయై
ఆహ్లోదజనన్యై
పుష్ట్యై
శివాయై
శివకర్త్యై
సత్యై
విమలాయై
విశ్వజనన్యై
తుష్టాయై
దారిద్ర్యనాసిన్యై
ప్రీతిపుష్కరిణ్యై
ఓం శాంతాయై నమః
శక్లమాల్యాంబరాయై
శ్రియై
భాస్కర్యై
బిల్వనిలయాయై
వరారోహాయై

యశస్విన్యై
వసుంధర్యై
ఉదారంగాయై
హరిణ్యై నమ:
హేమమాలిన్యై
ధనధాన్యకర్యై
సిద్ధ్యై
స్త్రైణసౌమ్యాయై
శుభపదాయై
నృపవేశ్మగతానందాయై
వరలక్ష్మ్యై
వసుప్రదాయై
శుభాయై
ఓం హిరణ్యప్రాకారాయై నమః
సముద్రతనయాయై
జయాయై
మంగళాదేవ్యై
విష్ణువక్షస్థలాయై
విష్ణుపత్న్యై
ప్రసన్నాక్ష్యై
నారాయణ సమాశితాయై
దారిద్ర్యధ్వంసిన్యై
దేవ్యై నమః
సర్వోపద్రవనివారిణ్యై
నవదుర్గాయై
మహాకాళ్యై
బహ్మవిష్ణువివాత్మికాయై
త్రికాలజ్ఞానసంపన్నాయై
భువనేశ్వర్యై

## కథా ప్రారంభము

సూతపౌరాణికుండ శౌనకుడు మొదలగు మహర్షులను జూచి యిట్లనియె "మునివర్యులారా! స్త్రీలకు సౌభాగ్యములు గలుగునట్టి యొక వ్రతరాజంబును పరమేశ్వరుండు పార్వతీదేవికి జెప్పె. దానింజెప్పెద. వినుండు. కైలాస పర్వతమున వజ్రవిద్రుమ వైడూర్యాది మణీగణ ఖచితంబగు సింహాసనంబునందు పరమేశ్వరుండు కూర్చుండియుండ పార్వతీదేవి పరమేవ్వరునకు నమస్కరించి దేవా! లోకంబున స్త్రీ ఏ వ్రతం బొనర్చిన సర్వ సౌభాగ్యంబులు పుత్ర పౌత్రాదులుం గలిగి సుఖంబుగ యుందురో, అట్టి వ్రతంబు నాకానతీయ వలయుననిన ఆ పరమేశ్వరుడిట్లనియే. ఓ మనోహరీ! స్త్రీలకు పుత్ర పౌత్రాది సంపత్తుల గలుగంజేసెడి వరలక్ష్మి వ్రతంబును నొక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణమాస శుక్ల పక్ష పూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారమునాడు చేయవలయు" ననిన పార్వతీదేవి యిట్లనియె. ఓ లోకాధినాథా! మీరానతిచ్చిన వరలక్ష్మి వ్రతంబు నెట్లు చేయవలయును. ఆ వ్రతంబునకు విధియేమి? ఏ దేవతను పూజింపవలయును. పూర్వంచెవరిచే నీ వ్రతం బాచరింపబడియెం? వీనినెల్ల సవిరంబుగా వచియింపవలయునని ప్రార్థించిన పరమేశ్వరుండు పార్వతీదేవిని గాంచి, "ఓ కాత్యాయనీ!" వరలక్ష్మి వ్రతము సమస్తంబును జెప్పెద వినుము.

మగథ దేశంబున కుండినంబను నొక పట్టణము గలదు. ఆ పట్టణము బంగారు ప్రాకారంబులతోడను, బంగారు మేడలు గల యిండ్లతోడను గూడియుండెను. అట్టి పట్టణమునందు చారుమతియును నొక బ్రాహ్మణ స్త్రీ గలదు. ఆ వనితామణి పెనిమిటిని దేవునితో సమానునిగా దలంచి ప్రతిదినంబును నుదయంబున మేల్కాంచి స్నానంబుచేసి పుష్పంబులచే పెనిమిటిని పూజచేసి పిదప నత్తమామలకు అనేక విధంబులైన యుపచారంబులను జేసి యింటిపనులను జేసికొని గయ్యాళిగాక మితముగాను హితముగాను భుజించుచునుండెను.

ఇట్లుండ అమ్మహాపతివ్రతయందు మహాలక్ష్మికి ననుగ్రహము కలిగి యొకనాడు స్వప్నంబున ప్రసన్నయై ఓ చారుమతీ! నేను వరలక్ష్మీదేవిని, నీ యందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని, శ్రావణ శుక్లపూర్ణిమకు ముందుగా వచ్చెడు శుక్రవారమునాడు నన్ను పూజించిన నీవు కోరిన వరంబుల నిచ్చెదనని వచించిన చారుమతీదేవి స్వప్నంబులోనే వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి నమస్తే సర్వలోకానాం జనన్యైపుణ్యస్తోత్రముచేసి, ఓ జగజ్జననీ! నీకటాక్షంబుగలిగెనేని జనులు ధన్యులు, విద్యాంసులుగను, సకల సంపన్నులుగనునయ్యెదరు. నేను జన్మాంతరంబున చేసిన పుణ్యవిశేషములచే మీ పాద దర్శనంబు నాకు గలిగెనని చెప్పిన,

మహాలక్ష్మి సంతోషము చెంది చారుమతికి ననేక వరంబులిచ్చి యంతర్ధానంబునొందె

చారుమతి తత్ క్షణంబున నిదుర మేల్కొని యింటికి నాలుగు ప్రక్కలు జూచి వరలక్ష్మీదేవిని గానక ఓహో కలగంటినని యా స్వప్న వృత్తాంతము పెనిమిటి మామగారు మొదలయిన వాండ్రతో జెప్ప, వారు ఈ స్వప్నము మిగులనుత్తమమయినది. శ్రావణమాసంబు వచ్చినతోడనే వరలక్ష్మీ వ్రతంబవశ్యంబుగ జేయవలసినదని చెప్పిరి. పిమ్మట చారుమతియును, స్వప్నంబు విన్న స్త్రీలును శ్రావణమాసంబెప్పుడు వచ్చునాయని యెదురు చూచుచుండిరి. ఇట్లుండగా వారి భాగ్యోదయమున పూర్ణిమకు ముందుగా వచ్చేడి శుక్రవారము వచ్చెను.

అంత చారుమతి మొదలగు స్త్రీలందరును ఈ దినంబే గదా వరలక్ష్మీదేవి చెప్పిన దినంబని యుదయంబునకే మేల్కాంచి స్నానములంజేసి చిత్రవస్త్రంబులం గట్టుకొని, చారుమతి గృహంబున నొక్క ప్రదేశమునందు గోమయంబుతో నలికి మంటపము ఏర్పఱచి, యందొక కొత్త వస్త్రంబువైచి దానిపై క్రొత్త బియ్యముపోసి మఱ్ఱి చిగుళ్లు మొదలగు పంచ పల్లవంబులచే కలశము ఏర్పఱచి, యందు వరలక్ష్మీ దేవినిన ఆవాహనము చేసి చారుమతి మొదలగు స్త్రీలందఱు మిగుల

భక్తియుక్తులై ఉదయము/సాయంకాలము "పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూచితే, నారాయణ ప్రియేదేవి సుప్రీతాభవ సర్వదా" అను నీ శ్లోకంబుచే ధ్యానావాహనాది షోడశోపచార పూజలంజేసి, తొమ్మిది సూత్రంబులు గల తోరణంబును దక్షిణహస్తంబున గట్టుకొని వరలక్ష్మీ దేవికి నానావిధ భక్ష్యభోజ్యంబులను నివేదనముచేసి ప్రదక్షిణము చేయగానే ఆ స్త్రీలకందఱకి కాళ్ళయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దంబుగలిగె, అంత కాళ్ళకు కట్టుకొనిన గజ్జెలు మొదలగు నాభరణములు గలిగి యుండగ చారుమతి మొదలగు స్త్రీలందఱును ఓహో! వరలక్ష్మీదేవి కటాక్షము వలన గలిగినదని పరమానందంబు నొంది మఱియొక ప్రదక్షిణంబు చేయ హస్తములందు ధగద్ధగాయమాన మానంబొలయుచుండు నవరత్న ఖచితంబులైన కంకణములు మొదలగు నాభరణములుండుటంగనిరి, ఇంక చెప్పనేల! మూడవ ప్రదక్షిణంబుగావించినతోడనే యా స్త్రీలందఱు సర్వభూషణాలంకృతలైరి, చారుమతి మొదలగు నా స్త్రీల గృహంబులెల్ల స్వర్ణమయంబులై రథగజతురగ వాహనంబులతోడ నిండియుండెను. అంత స్త్రీలను దొడ్కోని గృహంబులకు బోవుటకు వారి వారి యిండ్లనుండ గుఱ్ఱములు, ఏనుగులు, బండ్లును నా స్త్రీలు వరలక్ష్మీ దేవిని పూజించు స్థలంబునకు వచ్చి నిండియుండె.

పిదప చారుమతి మొదలగు స్త్రీలందఱు తమకు కల్పోక్త ప్రకారముగం బూజ చేయించిన బ్రాహ్మణోత్తముని గంధ పుష్పాక్షతలచే బూజించి పండ్రెండు కుడుములు వాయినదానంబిచ్చి దక్షిణ తాంబూలంబు నొసంగి నమస్కారము చేసి, యా బ్రాహ్మణోత్తమునిచే నాశీర్వాదంబునొంది వరలక్ష్మిదేవికి నివేదనము చేసిన భక్ష్యాదులను బంధువుల తోడనెల్లరును భుజించి తమకొఱకు వచ్చి కాచుకొని యుండెడు గుఱ్ఱములు, ఏనుగులు మొదలగు వాహనములనెక్కి తమతమ యిండ్లకుంబోవుచు ఒకరితో నొకరు ఓహో! చారుమతీదేవి భాగ్యంవేమని చెప్పవచ్చును. వరలక్ష్మీదేవి తనంతటనే స్వప్నములో వచ్చి ప్రత్యక్షంబాయెను ఆ చారుమతీదేవి వలననే గదా మనకిట్టి మహాభాగ్య సంపదలు గలిగెనని చారుమతీదేవిని మిక్కిలి పొగడుచు తమతమ యిండ్లకు బోయిరి.

పిదప చారుమతి మొదలగు స్త్రీలందఱు ప్రతిసంవత్సరంబు నీవ్రతంబు చేయుచు పుత్రపౌత్రాభివృద్ధి గలిగి ధనకనక వస్తు వాహనముల తోడ గూడుకొని సుఖంబుగ నుండిరి. కావున ఓ పార్వతి యీ యుత్తమమైన వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతులవారును చేయవచ్చును. అట్లొనర్చిన సర్వసౌభాగ్యమునుం గలిగి సుఖంబుగ నుందురు.

ఈ కథను విను వారలకును చదువువారలకును వరలక్ష్మి ప్రసాదము వలన సకల కార్యంబులు సిద్ధించును. కొబ్బరికాయ కొట్టి నివేదించి

" వాక్కు తప్పినా వరం తప్పరాదు

కథ లోపమైనా ఫలలోపం రారాదు"

తల్లీ మా తప్పుల్ని క్షమించి మమ్మల్ని అనుగ్రహించు అని నమస్కారం చేసుకొని ప్రసాదాన్ని స్వీకరించాలి.

సర్వేజనాః సుఖినోభవంతు

ఓం శాంతిః శాంతిః శాంతిః